తెలంగాణ జాతీయ దినపత్రిక

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 19
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 07, జూన్ 2023


## నేడు ములుగుకు మంత్రి కేటీఆర్



**ములుగు, జూన్ 6(ప్రజా మంటలు):** రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు అడవుల ఖిల్లా ములుగు జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో రూ.131.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉదయం 10:15 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. కళాశాల పకనే రూ.65 కోట్లతో నిర్మించనున్న సమీకృత కలెక్టరేట్ భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. దాని పకనే రూ.38.50 కోట్లతో జిల్లా పోలీస్ కార్యాలయ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. అదేప్రాంతంలో రూ.10.40 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయాల పక్కా భవనాలకు శంకుస్థాపన చేస్తారు. సమీకృత కలెక్టరేట్ ఎదురుగా రూ.1.25 కోట్లతో నిర్మించే మోడల్ బస్టాండ్‌కు, రూ.50 లక్షలతో బండారుపల్లి శివారులో నిర్మించే సేవాలాల్ భవనానికి శంకుస్థాపన చేస్తారు.


Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri




## ఆంధ్రాలో చిమ్మచీకట్లు...

# తెలంగాణలో వెలుగులు

- తెలంగాణ ఏర్పడితే చిమ్మచీకటని శాపాలు
- నేడు తెలంగాణలో వెలుగుజిలుగులు
- ఆంధ్రాలో మాత్రం చిమ్మ చీకట్లు
- ధరణిని వద్దన్న వాడినే బంగాళాఖాతంలో వేద్దాం
- గృహలక్ష్మి కింద నియోజకవర్గానికి 3వేల ఇళ్లు
- తెలంగాణ వల్లనే వ్యవసాయంలో నంబర్ వన్
- ప్రాజెక్టులతో జలకళ ఉట్టి పడుతోంది
- పాలమూరు ఉమ్మడి జిల్లాలో పచ్చదనం
- గంజి కేంద్రాలు బంద్..కొనుగోలు కేంద్రాల రాక
- నాగర్‌కర్నూలు పర్యటనలో సిఎం కెసిఆర్

**నాగర్‌కర్నూల్,జూన్6(ప్రజా మంటలు) :** తెలంగాణ మోడల్ మాకు కావాలని దేశమంతా కోరుతున్నారు అని సీఎం కేసీఆర్ తెలిపారు. అనేక సభల్లో దేశం రమ్మంటుంది.. పోవాల్నా అంటే పో బిడ్డా మేం ఆశీర్వదిస్తాం అని మీరంతా చెప్పారు. తెలంగాణ ప్రజలే నా బలగం.. నా బంధువులు మీ ధైర్యంతోనే నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ చిమ్మ చీకటి అయితదని నాడు ఆంధ్రా నాయకులు శాపం పెట్టారని కేసీఆర్ గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణ వెలుగుజిలుగులతో మెరిసిపోతోంది. ఆంధ్రా చిమ్మచీకట్లో ఉంది. దేశంలో ఎక్కడా కూడా ఇంత మంచిగా కరెంట్ లేదు. గిరిజనులకు

## నాగర్ కర్నూలులో కొత్త కలెక్టరేట్..

- ఎస్పీ కార్యాలయాలకు కెసిఆర్ ప్రారంభం
- పార్టీ బిఆర్ఎస్ కార్యాలయం కూడా ప్రారంభోత్సవం

**నాగర్‌కర్నూల్,జూన్6(ప్రజా మంటలు) :** నాగర్‌కర్నూల్ పర్యటనలో పలు ప్రారంభోత్సవాలకు సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారు. కొత్తగా ఏర్పట్ట జిల్లాల కేంద్రంలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు కార్యాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత కలెక్టరేట్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. కార్యాలయంలో పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. చాంబర్‌లో కలెక్టర్ ఉదయ్ కుమార్‌ను కూర్చుండబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కొత్త జిల్లాలను సీఎం

మిగతా... 2లో

## కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి..!

- త్వరలోనే రాహుల్, ప్రియాంకల సమక్షంలో చేరిక
- ఈ నెలాఖరులో ముహూర్తం ఉంటుందన్న సంకేతాలు



**హైదరాబాద్,జూన్6 (ప్రజా మంటలు) :** బీఆర్ఎస్ బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరికకు రంగం సిద్ధం అయ్యింది. వారు కూడా బిజెపిలో కన్నా కాంగ్రెస్‌లో చేరడమే మేలని భావిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఆపార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలతో హైకమాండ్ చర్చలు జరిపింది. కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇప్పటికే అభిమానులకు ఆ ఇద్దరు నేతలు సంకే తాలిచ్చారు. కాగా ఈనెల 12న తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రియాంక , రాహుల్ గాంధీలతో సమావేశం కానున్నారు. ఈనెల 20వ తేదీ లేదా 25న ఖమ్మంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే రాహుల్ అమెరికా పర్యటన తర్వాత ఖమ్మం సభపై నిర్ణయం తీసుకోనున్నారు. పూర్తి సమా చారం అందవలసి ఉంది.
ఇటీవల వీరిని బిజెపిలోకి రప్పించేందుకు ఈటెల రాజేందర్ ప్రయత్నించి విఫలం అయ్యారు. కర్నాటక ఫలితాల

మిగతా... 2లో

## బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

- మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ సంచలన వ్యాఖ్య
- కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం



**హైదరాబాద్,జూన్6 (ప్రజా మంటలు) :** భాజపాలో సీఎం కేసీఆర్ కోవర్టులున్నారని మాజీ ఎమెల్యే, బిజెపి నేత నందీశ్వర్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నగరంలో బీజేపీ కీలక నేతల్లో ఒకరైన పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరమైన పరిణామానికి దారితీసేలా ఉన్నాయి. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూలంగా మారతాయని, బీజేపీ నుంచి ఆ పార్టీలోకి వలసలు ఖాయమంటూ

మిగతా... 2లో



## కొత్తపార్టీ యోచనలో
# సచిన్ పైలట్

- రాజస్థాన్‌లో ముదరిన విభేదాలు
- సిఎం అవోక్ గెహ్లాట్ తీరుపై అసంతృప్తి

**జైపూర్,జూన్6(ప్రజా మంటలు) :** రాజస్థాన్ కాంగ్రెస్‌లో రాజకీయాలు రసకందాయంలో పడినట్టే కనిపిస్తోంది. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ , ఆయన మాజీ డిప్యూటీ సచిన్ పైలట్ మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాలు పతాక స్థాయికు చేరుకుంటున్నాయి. వసుంధరా రాజే సారథ్యంలోని గత బీజేపీ ప్రభుత్వ అవినీతిపై చర్యలకు డిమాండ్ చేస్తూ గెహ్లాట్‌కు డెడ్‌లైన్ విధించిన సచిన్ పైలట్ ఎట్టకేలకు తనదారి తాను చూసుకునేందుకు

మిగతా... 2లో

## రైల్వే ప్రమాదంపై సిబిఐ దర్యాప్తా..!



- తీవ్రంగా తప్పపట్టిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే
- పలు ప్రశ్నలు సంధిస్తూ ప్రధాని మోడీకి లేఖ

**న్యూఢిల్లీ,జూన్6(ప్రజా మంటలు) :** ఒడిశా రైలు ప్రమాదంపై సీబీఐతో దర్యాప్తు జరిపించనున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన ప్రకటనను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను గాలికొదిలేసి ఇలా దర్యాప్తు సంస్థలకు అప్పగించినంత మాత్రాన ఏం ప్రయోజనం అని లేఖలో ప్రశ్నించారు. రైల్వేలో సిబ్బంది కొరత, సంస్థాగత లోపాలను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. ప్రస్తుతం భారతీయ రైల్వేలో 3 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఘోర ప్రమాదం జరిగిన తూర్పు కోస్తా రైల్వేలోనూ 8,278 పోస్టులు భర్తీ కాకుండా ఉన్నాయి. వీటిని గత 9 ఏళ్లుగా ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. మైసూరులో రెండు రైళ్లు ఢీకొన్న విషయం ప్రస్తావిస్తూ సిగ్నలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరిస్తూ గత ఏడాది ఫిబ్రవరి 8న నైరుతి జోనల్ రైల్వే చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ రైల్వే బోర్డుకు లేఖ రాశారు. అంతటి కీలకమైన హెచ్చరికను రైల్వేశాఖ ఎందుకు విస్మరించిందన్నారు. రైల్వే సేఫ్టీ కమిషన్ (సీఆర్ఎస్) చేసిన హెచ్చరికలపై రైల్వేబోర్డు పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు పార్లమెంటరీ స్థాయీ సంఘం గత డిసెంబరులో సమర్పించిన నివేదికలో పేర్కొంది. సీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసి అది స్వతంత్రంగా పని చేసే విధంగా ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. 2017-18 నుంచి 2020-21 మధ్యకాలంలో ప్రతి 10 ప్రమాదాల్లో 7 పట్టాలు తప్పడం వల్లే జరిగినట్లు

మిగతా... 2లో

## బాలాసోర్‌కు చేరుకున్న సిబిఐ బృందం

- రైల్వే ప్రమాదంపై దర్యాప్తునకు రంగంలోకి అధికారులు





**న్యూఢిల్లీ,జూన్6(ప్రజా మంటలు) :** ఒడిశాలోని బహనాగా బజార్‌లో జరిగిన రైలు ప్రమాదంపై రైల్వే మంత్రిత్వ శాఖ, ఒడిశా ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు సంస్థ సీబీఐ తెలిపింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, యశ్వంత్‌పూర్-హౌరా ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ప్రమాదానికి సంబంధించి సంబంధించిన రైలు

మిగతా... 2లో



## ప్రజానాడి




## గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో 51 పరిశ్రమలు

- మంత్రి కెటిఆర్ శంకుస్థాపన

**యాదాద్రి భువనగిరి,జూన్6 (ప్రజా మంటలు) :** గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఒకేసారి 51 పరిశ్రమలకు మంత్రి కెటిఆర్ శ్రీకారం చుట్టారు. జిల్లాలో మంత్రి కేటీఆర్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెంలోని హ్యాండ్లూమ్ మోడ్రన్ సేల్స్ షోరూం నిర్మాణానికి మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. పరిశ్రమలతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, సెవజ్ ట్రీట్‌మెంట్ ఎలాంట్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ కార్యా లయం, తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ (టిఫ్)ను ప్రారంభిం చారు. టాయ్స్ పార్కుకు భూమి పూజ కూడా చేశారు. రూ. 156 కోట్లతో 106 ఎకరాల స్థలంలో ఈ పార్కును నెలకొల్పుతున్నది. రీన్ ఇండస్ట్రియల్ పార్కులో కామన్ ఫెసిలిటీ సెంటర్ అందుబాటులోకి రానున్నది. 5 ఎకరాల స్థలంలో సుమారు రూ.41 కోట్లతో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ కేంద్రాన్ని జనవరి 2021లో శంకుస్థాపన చేశారు. రెండు బ్లాక్‌లుగా నిర్మించిన ఈ సెంటర్ మొదటి బ్లాక్‌లో సమావేశ మందిరాలు, నైపుణ్య శిక్షణ కేంద్రం, ఆడిటోరియం, ఐలా, టిఫ్ కార్యాలయాలు, రెస్టా రెంట్లు, బ్యాంక్‌ల కోసం నిర్మించారు. పార్కులో ఉత్పత్తి చేసిన పరిశ్రమల వస్తువులను ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా రెండో బ్లాక్‌ను నిర్మించనున్నారు.ు

ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, పల్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి
# మళ్లీ మంచి రోజులు

- పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుంది
- టిడిపి పునాదితోనే తెలంగాణ పురోగమిస్తోంది
- టిడిపితోనే తెలుగువారి ప్రభ వెలగింది
- ఐటి అభివృద్ధికి చేసిన కృషి ఫలిస్తోంది
- ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ శ్రేణులతో చంద్రబాబు
- బాబును ఘనంగా సత్కరించిన కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్,జూన్6(ప్రజా మంటలు) :** తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ మంచి రోజులు వస్తాయని, ఏదో ఒకరోజు తప్పకుండా తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు భరోసా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందంటే.. అది తెలుగు దేశం ప్రభుత్వం వేసిన పునాది అని చెప్పుకొచ్చారు.

తెలంగాణలో టీడీపీ అధికారంలో లేకపోయినా పార్టీ శ్రేణుల్లో మాత్రం ఉత్సాహం బాగుందని అన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. ఎన్టీఆర్, పీవీ నరసింహారావు దేశానికి దశ దిశ చూపించారని చంద్రబాబు అన్నారు. టీడీపీ వచ్చిన తర్వాతే తెలుగువారి ప్రతిభ ప్రపంచానికి తెలిసిందని, ఇప్పుడు తెలుగు వారు ప్రపంచం నలుమూలలా ఉన్నారంటే అది తెలుగు దేశం పార్టీ ఘనతేనని చంద్రబాబు అన్నారు. అప్పట్లో తాను ఐటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి ప్రతి అడుగులో టీడీపీ వేసి

మిగతా... 2లో





# నాగర్ కర్నూలులో కొత్త కలెక్టరేట్..

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ఏర్పాటు చేసిన తెలిసిందే.ఆయా జిల్లాలకు అన్నిహంగులతో సమీకృత కలెక్టరేట్లను నిర్మించేందుకు నిర్ణయించారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల శివారులోని కొల్లాపూర్ చౌరస్తాలో 12ఎకరాల సువిశాల స్థలంలో 1.25లక్షల చదరపు అడుగుల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు రెండు అంతస్తుల్లో నిర్మాణమైంది. సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించారు. రూ.52కోట్లతో కలెక్టరేట్ నూతన భవనం నిర్మాణమైంది. ఇక్కడే 32శాఖల కార్యాలయాలు అందుబా టులోకి రానున్నాయి. అనంరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళ వారం ప్రారంభోత్సవం చేశారు. కార్యాలయానికి వచ్చిన సీఎం కేసీఆర్‌కు హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, డీజీపీ అంజనీకుమార్, ఎస్పీ మనోహర్‌తో పాటు పోలీసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది ముఖ్య మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కార్యాలయ శిలాఫకలాన్ని సీఎం కెసిఆర్ ప్రారంభించారు. కార్యాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చాంబర్‌లో ఎస్పీ మనోహర్‌ను కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్‌తో పాటు జిల్లా అధికారులు, నేతలు పాల్గొన్నారు.

ఆ తరవాత నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సాయంత్రం ప్రారంభించారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ జెండాను కేసీఆర్ ఆవిష్కరించారు. తెలంగాణ తల్లికి పూలమాల వేసి దండం పెట్టారు. పార్టీ ఆఫీసు ప్రారంభోత్సవ కార్య క్రమంలో మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆంధ్రాలో చిమ్మచీకట్లు... తెలంగాణలో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

పోడు భూములు పంచుకుంటున్నాం. పాలమూరు ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్ధండపూర్ రిజర్వాయర్లు నిండాయంటే పాలమూరు బంగారు తునక అవుతుంది. బ్రహ్మాండమైన పంటలు పండిస్తారు. వీటిని పూర్తి చేసి పాలమూరుకు వంద శాతం నీళ్లు ఇస్తాం. అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. మళ్లీ ఒక్కసారి మిమ్మల్ని అడుగుతున్నాను. ధరణి పోర్టల్ ఉండాల్నా..? తీసేద్దామా..? ధరణిని తప్పకుండా ఉంచుదాం. ఎవడైతే బంగాళాఖాతంలో వేద్దాం అన్నాడో వాన్నే బంగాళాఖాతంలో వేద్దాం. ముందుకు పోదాం. ధరణిలో సమస్యలు ఉంటే అధికారులకు,



ఎమ్మెల్యేలకు చెప్పండి. మంత్రులకు చెప్పండి.. నిమిషాల మీద పరిష్కారం చేస్తారు అని కేసీఆర్ సూచించారు. గృహలక్ష్మి కింద నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు చేస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంపీగా ఉండి తెలంగాణ సాధించాను కాబట్టి.. అన్ని నియోజకవర్గాలకు 4 వేల ఇండ్లు మంజూరు చేస్తున్నాం. వృత్తిపని వారు ఉన్నారు. బీసీ కులాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి కుటుంబానికి లక్ష సాయం చేస్తున్నాం. బీసీ కులాల్లో పేదలైన వారికి ఇది ఎంతో ఉపయోగం. ఈ నెల 9 నుంచి ప్రారంభించబోతున్నాం అన్నారు. ఈ విధంగా మానవీయ పాలన కొనసాగిస్తున్నాం. కులం లేదు జాతి లేదు. అందరూ మనవాళ్లే. అందరూ చల్లగా బతకాలి. ఈ పథకాల గురించి ఒక్కడైనా ఆలోచించారా? కంటి వెలుగు కార్యక్రమం ద్వారా లక్షలాది మందికి ఉచితంగా అద్దాలు ఇస్తున్నాం. ఒంటరి మహిళలు ఉన్నారు.. వారి గురించి ఎవరైనా ఆలోచించారా..? బీడీ కార్మికులకు ఒక్కడైనా రూపాయి ఇచ్చారా..? ఇవన్నీ కూడా చాలా మేధోమథనం నుంచి వచ్చాయి. అద్భుతమైన మానవీయ కోణంలో పని చేస్తున్నాం. ఇది రైతులు, గిరిజనులు, దళితుల ప్రభుత్వం అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ చూసినా గంజి కేంద్రాలు ఉండేవి.. ఇప్పుడు ఆ గంజి కేంద్రాలు మాయం అయ్యాయి.. పంటల కొనుగోలు కేంద్రాలు ప్రత్యక్షం అయ్యాయని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. తెలంగాణ రాకపోయి ఉంటే నాగర్‌కర్నూల్ జిల్లా కాకపోయేది. ఎస్పీ, కలెక్టరేట్ కార్యాలయాలు వచ్చేది కాదు. అద్భుతంగా ఈ భవనాలు రూపుదిద్దుకున్నాయి. తెలంగాణ ఉద్యమానికి చరిత్ర ఉంది. ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో చాలా వెనుకబాటు తనం ఉంది. ఇబ్బందులు ఉన్నాయి. సాగు, తాగునీటికి , కరెంట్‌కు ఇబ్బంది పడుతున్నారు.

ఇవన్నీ అర్థం కావాలంటే పాలమూరు ఎంపీగా ఉండాలని నిర్ణయించుకున్నాను. జయశంకర్ సార్ సూచన మేరకు పాలమూరు ఎంపీగా పోటీ చేసి గెలుపొందాను. ఆ రోజు వాస్తవంగా పాలమూరు జిల్లాలో ఉద్యమం బలంగా లేకుండే. కానీ మీరు చూపించిన ఆదరణతో ఎంపీగా గెలిపించారు. ఉద్యమ చరిత్రలో పాలమూరు జిల్లా పేరు శాశ్వతంగా ఉంటుంది. ఈ జిల్లా ఎంపీగా ఉంటూనే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాను. ఈ జిల్లాను ఎప్పటికీ మరిచిపోను అని కేసీఆర్ స్పష్టం చేశారు. సాధించుకున్న రాష్ట్రంలో తొమ్మిదేండ్లు గడిచిపోయాయి. ఈ తొమ్మిదేండ్లలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేసుకుని, భారతదేశంలోనే అగ్రభాగానా ఉన్నాం. అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నాం. తలసరి ఆదాయంలో మనమే



నంబర్ వన్. కరెంట్ వస్తదో రాదో తెలియని పరిస్థితి. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా మనమే నంబర్ వన్. సంక్షేమ రంగంలో కూడా రూ. 50 వేల కోట్లు ఖర్చు పెడుతూ ముందున్నాం అని కేసీఆర్ తెలిపారు.

అణగారిని దళిత జాతిని ఉద్ధరించాలనే ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా కుటుంబానికి 10 లక్షలు ఇచ్చి దళితబంధు ద్వారా ఆదుకుంటున్నాం అని కేసీఆర్ తెలిపారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఒక నాడు ముంబై బస్సులకు ఆలవాలం పాలమూరు. గంజి కేంద్రాలు వెలిసేవి. పాలమూరులో ఈ గంజి కేంద్రాలు ఏంటని ఏడ్చేవాళ్లం. గంజి కేంద్రాల పాలమూరు జిల్లాలో అవి మాయమయ్యాయి. పంట కొనుగోలు కేంద్రాలు వచ్చేశాయి. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయం ఇది. కేసీఆర్ రాకముందు ఇక్కడ్నుంచి మంత్రులు ఉన్నారు. కానీ మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. పాలమూరును దత్తతను తీసుకు న్నారు. కనీసం మంచినీళ్లు ఇవ్వలేక పోయారు. ఈ రోజు బ్రహ్మాండంగా మిషన్ భగీరథ ద్వారా కృష్ణా నీళ్లు దుంకుతున్నాయి. ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీకి ప్రత్యేకమైన చరిత్ర ఉంది. మహబూబ్‌నగర్, వనపర్తికి మంజూరు చేయగానే మీ ఎమ్మెల్యే నా దగ్గరికి వచ్చి మెడికల్ కాలేజీ కోరిండు. అప్పుడే ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి.. మెడికల్ కాలేజీ మంజూరు చేయించాం. ఐదు మెడికల్ కాలేజీలు పాలమూరు జిల్లాలోవ స్తాయనికలగన్నమా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. సిఎం పర్యటనలో మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస గౌడ్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, పాల్గొన్నారు.

# రైల్వే మంత్రి వైష్ణవ్ రాజీనామా డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనను రాజీనామా చేయమని డిమాండ్ చేయడం ఏమాత్రం తెలివైన పని కాదు' అని దేవెగౌడ అన్నారు. ప్రమాదంపై సీబీఐ దర్యాప్తు గురించి అడిగినప్పుడు, దానిపై తాను వ్యాఖ్యానించదలచుకోలేదని అన్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు ఒక స్టాండ్ తీసుకున్నారని, అయితే దీనివెనుక రాజకీయంగా దాడి చేసే ఉద్దేశాలు ఉండకూడదన్నదే తన అభిప్రాయమని చెప్పారు. కాగా, ఒడిశా రైలు ఘటనను సీబీఐ చేత దర్యాప్తు జరిపించాలని రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనతో కాంగ్రెస్ పార్టీ విభేదించింది. నేరాలపై విచారణకే సీబీఐ అనీ, రైలు ప్రమాదలపై విచారణకు కాదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన లేఖ రాశారు.

# కాంగ్రెస్‌లోకి పొంగులేటి, జూపల్లి..!

(మొదటి పేజీ తరువాయి)

తరవాత తెలంగాణలో బిజెపి గ్రాఫ్ అమాంతంగా పడిపోయింది. మొత్తంగా ఇన్నాళ్లు కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదిం చుతూ జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఓ నిర్ణయానికి వచ్చినట్టు వార్తలు వస్తు న్నాయి. వివిధ వర్గాలు, స్నేహితులు, అభిమానులతో చర్చల అనంతరం ఈ ఇద్దరి నేతలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తోంది. కర్ణాటక ఎన్నికల తర్వాత ఆ పార్టీపై పాజిటివ్ ధోరణితో నేతలు ఉన్నట్టు అర్థమవుతోంది. తమతోపాటు తమ అనుచరలకు టికెట్లు కేటాయిస్తే చేరేందుకు సిద్ధమని కాంగ్రెస్ అధిష్ఠానంతో చాలా రోజులుగా ఈ ఇద్దరి నేతలు చర్చలు జరుపుతున్నారు. ఈ విషయంపై సుదీర్ఘ మంతనాలు జరిపిన కాంగ్రెస్ అధినాయకత్వం ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈ మూడో వారంలో కానీ నెలాఖరుకు కానీ జూపల్లి, పొంగులేటి చేరికలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమెరికా టూర్‌లో ఉన్నారు. ఆయన వచ్చిన తర్వాత ఓ డేట్ ఫిక్స్ చేసుకుంటారు.

ఆ తర్వాత ఖమ్మంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి .. ఎవరు పార్టీలోకి వస్తామన్నా తీసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. ఆయన పేర్లు పెట్టి మరీ పిలుస్తున్నారు. అయితే పార్టీలో చేర్చుకోవడం వరకూ ఓకే కానీ వారికి టిక్కెట్లు కేటాయించే అంశంలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వలేకపోతున్నారు. టిక్కెట్ల కేటాయింపు ఆయన చేతుల్లో ఉండదు. అందుకే ఆయన పిలుపులకు స్పందించేవారు.. తెర వెనుక చర్చలు జరుపుతున్నారు. టిక్కెట్ల కేటాయింపు విషయంలో హామీ ఇస్తే.. పార్టీ కండువా కప్పుకుంటామని మంతనాలు జరుపుతున్నారు. దీనిపై హామీ దొరికిన వెంటనే పార్టీలో చేరేందుకు ఓకే చెబుతున్నారు. ఇప్పుడు పొంగులేటి, జూపల్లి విషయంలో అదే జరిగిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కచ్చితంగా అభ్యర్థిత్వం ఇవ్వాల్సిందే అనుకున్న నేతలు వస్తామంటే కాంగ్రెస్ పార్టీ కూడా పెద్దగా ఆలోచించదని ఈ ఎపిసోడ్‌తో అర్థమైంది. ఎంపీ టిక్కెట్ మీద పోటీ చేయాలంటే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ పార్టీని బలోపేతం చేసే అవకాశం ఉండాలని షరతు పెడుతున్నారు. అలాంటి నేతలకుట టిక్కెట్లు ఇచ్చేందుకు రెడీగానే ఉన్నామంటూ హామీ ఇస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇటీవల నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. చాలా మందితో చర్చలు జరుపుతున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ కు గురైన జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత పార్టీ ఆలోచన చేశారు. ఎన్నికలకు సమయం దగ్గర పడినందున అలాంటి ప్రయత్నం చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్న అంచనాలతో ఎలాన్ మార్చారు.

అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మొగ్గు చూపారు. అటు బీజేపీ కూడా వీళ్లిద్దర్నీ చేర్చుకునేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఆపార్టీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ రంగంలోకి వీళ్లతో మంతనాలు జరిపారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయని... అనుకున్నంత బలంగా బీజేపీ లేదన్న కారణాలతో వాళ్లు ఈటల ఆఫర్‌ను తిరస్కరించారు. ఈ సందర్భంగా ఈటల చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. లీడర్లు పార్టీలోకి రావాలని తాను ఆహ్వానిస్తుంటే... వాళ్లే తనకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారని చెప్పడం సంచలనంగా మారింది.

# రైల్వే ప్రమాదంపై సిబిఐ దర్యాప్తా..!

(మొదటి పేజీ తరువాయి)

కాగ్ నివేదిక ప్రత్యేకంగా చెప్పింది. అయినా.. దీన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. 2017-21 మధ్య ఈస్ట్ కోస్ట్ రైల్వేలో రైల్, వెల్డ్ (ట్రాక్ మెయింటెనెన్స్) తనిఖీలు ఒక్కటి కూడా జరగలేదు. కాగ్ చెప్పిన కీలక విషయాలను ఎందుకు పాటించలేదని నిలదీసారు. రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్‌కు 79 శాతం మేర నిధులు కోత పెట్టినట్లు కాగ్ పేర్కొంది. ఈ నిధికి ఏటా రూ.20వేల కోట్లు అందుతాయని బ్జడెట్ ప్రవేశపెట్టే సమయంలో చెప్పినా ఆ పని చేయలేదు. ట్రాక్ రెన్యూవల్ పనులకు అవసరమైన నిధులు ఎందుకు ఇవ్వడంలేదు..? ఇది ప్రయాణికుల భద్రతతో ఆడుకోవడం కాదా..?రైళ్లు ఢీ కొనకుండా గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన 'కవచ్'ను ఎందుకు పక్కనపెట్టారు..? దీనికి మీరు ఏం సమాధానం చెబుతారు..? రైల్వే బడ్జెట్‌ను 2017-18 నుంచి ప్రధాన బడ్జెట్‌లో విలీనం చేయడానికి కారణమేంటి..? అది రైల్వేశాఖ స్వతంత్రత, నిర్ణయాధికారాన్ని ప్రభావితం చేయలేదా..? రైల్వే స్వతంత్ర తను దెబ్బతీసి ప్రైవేటీకరణ కోసమే ఈ విధానం ప్రవేశపెట్టారా..?అని ఖర్గే ప్రశ్నించారు. బాలాసోర్ ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నామని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పినప్పటికీ ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. సీబీఐ నేరాలపై దర్యాప్తు చేయడానికి తప్పితే రైలు ప్రమాదాల కోసం కాదు. సాంకేతిక, వ్యవస్థాగత, రాజకీయ వైఫల్యాలకు బాధ్యులు ఎవరన్నది సీబీఐ తేల్చలేదు.

2016లో కాన్పుర్‌లో జరిగిన రైలు ప్రమాదంలో 150 మంది చనిపోయినప్పుడు రైల్వే మంత్రి దానిపై ఎన్ఐఏ దర్యాప్తు కోరారు. కానీ.. 2018లో ఎన్ఐఏ ఆ దర్యాప్తును మూసేసింది. ఛార్జిషీట్ దాఖలు చేయడానికి కూడా తిరస్కరించింది. నాటి ఘోరానికి కారకులు ఎవరన్నది ఇప్పటికీ తెలియదు. ఆ వాస్తవాన్ని విస్మరించి మళ్లీ ఇప్పుడు కొత్త దర్యాప్తు సంస్థ (సీబీఐ)ను తెరమీదికి తేవడం వల్ల ఏం ప్రయోజనం. రైల్వేలో ఉన్న భద్రతాపరమైన సమస్యలను పరిష్కరించడంతోపాటు, ప్రమాదాలకు బాధ్యులను గుర్తించకుండా ఇలా రోజుకో ప్రకటనతో దృష్టి మళ్లించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.

మానవ వనరుల కొరత కారణంగా రైల్వే లోకో పైలట్స్ కూడా ఎక్కువ గంటలు పని చేయాలని రైల్వే బోర్డు ఇటీవల చెప్పింది. వారిపై పనిభారం పెరగడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోంది.

ఆ పోస్టులు ఎందుకు భర్తీ చేయడం లేదన్నారు. రైల్వే ప్రైటీకరణను పార్లమెంటు సమావేశాల సమయంలో తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ రైళ్ల నుంచి స్టేషన్ల వరకు అన్నింటినీ ప్రైవేటు పరం చేస్తున్నారు. ఎవరితో సంప్రదింపులు జరపకుండా నేషనల్ రైల్ ఎలాన్ 2050 తయారు చేయడం రైల్వేను బలహీనం చేసి, దాన్ని ప్రైవేటు కంపెనీలకు పంచిపెట్టడానికి కాదా..?అని అన్నారు.

# కొత్తపార్టీ యోచనలో సచిన్ పైలట్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమైనట్టు ఆయన సన్నిహిత వర్గాల సమాచారం. ఈనెల 11న ఆయన కొత్త పార్టీ పెట్టనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం రెండు పేర్లను కూడా ఆయన రిజిస్టర్ చేసినట్టు సమాచారం.

సచిన్ పైలట్ సన్నిహత వర్గాల సమాచారం ప్రకారం, పైలట్ తన తండ్రి రాజేష్ పైలట్ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 11న దౌసలో కొత్త పార్టీ ఏర్పాటు ప్రకటన చేయనున్నారు. ఇందుకోసం ప్రొగ్రసివ్ కాంగ్రెస్ , రాజ్ జన సంఘర్ష్ అనే రెండు పేర్లను ఇప్పటికే ఆయన రిజిస్టర్ చేయించారు. కొత్త పార్టీ ఏర్పాటుపై కొద్దికాలంగా ఆయన తన సన్నిహితులతో మంతనాలు సాగిస్తున్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, ఆయన మాత్రం దీనిపై ఇంతవరకూ పెదవి విప్పలేదు. కాగా, అవినీతిపై తాను చేపట్టిన పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లాలంటే ప్రత్నామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం మినహా పైలట్‌కు మరో గత్యంతరం లేదని రాజకీయ పండితులు అంటున్నారు. కొద్దికాలంలో రాజస్థాన్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు పెరుగుతున్నాయి. వసుంధరా రాజే సర్కార్ హయాంలో అవినీతిపై గెహ్లాట్ చర్యలు తీసుకోవాలంటూ ఇటీవల ఒకరోజు నిరాహార దీక్షను పైలట్ చేపట్టారు. ఐదు రోజుల పాదయాత్ర కూడా సాగించారు. మే 31వ తేదీలోగా తన డిమాండ్‌పై గెహ్లాట్ స్పందించాలని పైలట్ గడువు కూడా విధించారు. ఈ క్రమంలోనే



కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన ఉద్రిక్తతలను చల్లబరచేందుకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్వయంగా గెహ్లాట్, పైలట్‌ను ఢిల్లీ పిలిపించుకుని చర్చలు జరిపారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను కలిసికట్టుగా ఎదుర్కోవాలని గెహ్లాట్, పైలట్ నిర్ణయించినట్టు కాంగ్రెస్ అధికార ప్రతినిధులు మీడియా ముందు ఆర్భాటంగా ప్రకటించారు. అయితే, ఆ తర్వాత రాజస్థా?న్ చేరుకున్న పైలట్....గెహ్లాట్ సర్కార్‌కు విధించిన గడువు ఈరోజుతో తీరనుందని, అవినీతి వ్యతిరేక పోరాటం ముందుకు తీసుకువెళ్తానని ప్రకటించడంతో కాంగ్రెస్‌లో తలెత్తిన విభేదాలు తగ్గుముఖం పట్టలేదనే సంకేతాలు మరోసారి ప్రస్ఫుటమయ్యాయి.

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి

# మళ్లీ మంచి రోజులు

(మొదటి పేజీ తరువాయి)

ముద్ర ఉందని అన్నారు. రెండు రాష్ట్రాల్లోనూ తెలుగువారి కోసం టీడీపీ పనిచేస్తుందని చెప్పారు. ప్రతి తెలుగువాడిని సంపన్నుడిని చేయడమే టీడీపీ లక్ష్యం అని చంద్రబాబు చెప్పారు. దేశంలోని వంద ప్రధాన నగరాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని తెలిపారు. మరోసారి తనను టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ బలోపేతం కోసం బాగా పనిచేస్తున్నారని కితాబు పలికారు. హైదరాబాద్‌ను ఇంచ్ బై ఇంచ్ అభివృద్ధి చేశామన్న సంతృప్తి తనకుందన్నారు. తన తర్వాత



వచ్చిన ముఖ్యమంత్రులు అభివృద్ధిని కొనసాగించారని పేర్కొన్నారు. ఏపీ సీఎం అభివృద్ధిని ఆపేసి విధ్వంసాన్ని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం టీడీపీ పనిచేస్తోందన్నారు. తెలంగాణ గడ్డ మీదనే టీడీపీ పుట్టిన విషయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతోందని చెప్పారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం, టీటీడీపీ కమిటీలు పూర్తిచేయటం అభినందనీయమన్నారు. తెలుగు ప్రజలకు రుణపడి ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి తాను హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చానని చెప్పారు. చంద్రబాబుకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పలువు సీనియర్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం అనంతరం తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులు, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ టీడీపీ అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలతో చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకునే అవకాశం ఉన్నట్లుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబు, బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో చర్చలు జరిపారు. దీంతో పొత్తు వార్తలకు మరింత బలం వచ్చినట్లు అయింది. ఈ క్రమంలో బీజేపీతో పొత్తు సహా తెలంగాణలో పార్టీ పరిస్థితులపై రాష్ట్ర నేతలతో టీడీపీ అధినేత చంద్రబాబు చర్చించినట్లు సమాచారం.గత శనివారం ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసంలో అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన ఈ సమావేశం దాదాపు 40 నిమిషాలపాటు కొనసాగింది. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై బీజేపీ పెద్దలతో చంద్రబాబు చర్చించారు. ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కావడంతో పొత్తుల విషయంపై చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారని ఏపీలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు కూడా ఉండటంతో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను ఆహ్వానించడంతో పాటు పాత మిత్రులను తమతో కలిసి రావాలని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బిజెపిలో కెసిఆర్ కోవర్టులు

(మొదటి పేజీ తరువాయి)

విశ్లేషణలు వెలువడుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. కోవర్టుల పేర్లను భాజపా పెద్దలకు చెప్పానని, కోవర్టుల తీరు మారకపోతే పేర్లను మీడియాకు వెల్లడిస్తానని అన్నారు. ఆ కోవర్టులెవరో త్వరలో వెల్లడిస్తానని ఆయన చెప్పారు. మరో 15 రోజుల్లో సంచలన ప్రకటన చేస్తానన్నారు. మరోవైపు నందీశ్వర్ గౌడ్ బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. బీజేపీలో కోవర్టులు ఉన్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి. పార్టీ మారే ఉద్దేశ్యంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారనే విశ్లేషణలు ఊపందు కున్నాయి. మరో 15 రోజుల్లో ప్రకటన చేస్తానని నందీశ్వర్ గౌడ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. నిజంగానే కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారా? అనే చర్చ ఊపందుకుంది. కాగా నందీశ్వర్ గౌడ్ నిజంగానే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే వలసలు ప్రారంభమయ్యాయా? అనే చర్చ తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఎందుకుంటే ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ చేరడం ఖాయమైపోయిందని, క్లియరెన్స్ అందిందని వార్తలు వెలువడుతున్న విషయం తెలిసిందే..

# బాలాసోర్‌కు చేరుకున్న సిబిఐ బృందం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంపై కేసు నమోదు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కూడా తన సమ్మతిని తెలిపింది. రైలు ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉందా, నిర్లక్ష్యం వల్ల జరిగిందా లేదంటే సాంకేతిక లోపం వల్ల జరిగిందా అన్న పలు అంశాలపై సీబీఐ విచారణ జరపనుంది. సీబిఐ బృందం బాలాసోర్‌కు చేరుకుంది. ప్రస్తుతం దర్యాప్తు జరుపుతోందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ రైల్వే బోర్డు జూన్ 4న నిర్ణయం తీసుకుంది. ఫోరెన్సిక్, అఃఎ బృందం



సాక్ష్యాలను సేకరిస్తున్నారని, ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని, వారికి రైల్వే కూడా సహాయం చేస్తోందని సౌత్ ఈస్టర్న్ రైల్వే అఖఖీక్ష ఆదిత్య కుమార్ చౌదరి తెలిపారు. ఖరగ్‌పూర్, బాలాసోర్‌తో సహా పలు ప్రాంతాల్లో రైల్వే సేఫ్టీ కమిషనర్ బృందం కూడా పని చేస్తోంది. వారు మొత్తం సమాచారాన్ని సేకరిస్తున్నారు. లోకో పైలట్ మరణానికి సంబంధించి కొన్ని నకిలీ వార్తలు ప్రచారం అవుతున్నాయి. కానీ స్టేషన్ మాస్టర్, లోకో పైలట్ ఆరోగ్యం నిలకడం ఉందని, వారు భువనేశ్వర్‌లో చికిత్స పొందుతున్నారని అధికారులు ఇంతకుమునుపే వెల్లడించారు. ఒడిశా పోలీసులు రైల్వే చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా ఈ ఘటనలో మరణించిన 101 మందిని ఇంకా వారి కుటుంబాలు లకెయిమ్ చేయవలసి ఉండగా, సుమారు 200 మంది వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.



## ఈదురుగాలులతో కూడిన వర్షం

**కోరుట్ల టౌన్ జూన్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షం భీభత్సాన్ని సృష్టించింది. శివారులోని బంజారా నగర్ కాలనీ వద్ద చెట్టు విరిగి పడడంతో వాహదారులకు ఇబ్బంది కలిగింది. అధికారులు వాటిని తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. విద్యుత్ కు అంతరాయం





కలగడంతో విద్యుత్ అధికారులు పునరుద్దరించారు. అయ్యప్ప గుట్ట సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అతి పురాతణమైన రావి చెట్టు గాలులకు నెల కూలింది.

## జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం

### నియోజకవర్గ ఇన్చార్జి గా గజ్జల దామోదర్ నేత

**జనగామ జూన్ 06 (ప్రజామంటలు):** జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్ చార్జిగా చిల్పూర్ మండలం చిన్న



పెండ్యాల గ్రామానికి చెందిన పద్మశాలి కులస్థుడు గజ్జల దామోదర్ నేతను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు అవార్ మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షులు మాడరాజా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ.... స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గ్రామాలలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి పద్మశాలి కులస్తులను ఐక్యమత్యం చేస్తూ సంఘాన్ని మరింత బలపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు పద్మశాలిలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. తన నియామకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర జనగామ జిల్లా అధ్యక్షులు చింతకింది కృష్ణమూర్తి తో పాటు బంధువులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కాలువను బాగు చేయరా?!

**కోరుట్ల టౌన్ జూన్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతం లోని వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద కొద్దిపాటి



వర్షానికే మురుగునీటి కాలువ నిండిపోయి మురుగు నీరు రోడ్డు పైకి రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. మురుగునీటి కాలువలో గల పైపు ను తొలగించి మురుగునీటి కాలువపై కల్వర్టును నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని, ఇకనైనా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టవలసిందిగా ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో, మెరుగైన ఆధార్ సేవలు అందించినందుకుగాను జిల్లా స్థాయిలో ఉత్తమ ఆధార్ కేంద్ర ఆపరేటర్‌గా అవార్డు అందుకున్న పాలకుర్తి 'మీ సేవ' యజమాని పొన్నాల శోభన్ బాబు.

## వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి

**రాయికల్ జూన్ 06 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని మైతాపూర్, ఉప్పుమడుగు, రాయికల్ రూరల్ అంగన్వాడీ కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా ఆయా అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ పద్మావతి మొక్కలు నాటి హరిత హారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మొక్కల పెంపకం ద్వారా వాతావరణం సమతుల్యాన్ని కాపాడాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు రజిత దేవి, శాంత, మమతా, పద్మ లత, స్రవంతి, రమాదేవి, గ్రామస్తులు చిన్నారులు, ఆయమ్మ లు పాల్గొన్నారు.

# జూన్ 11న కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన

### బహిరంగసభకు తరలి రండి

### మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి

**జనగామ జూన్ 06 (ప్రజామంటలు):** జూన్ 11న కొత్తగూడెం జరుగనున్న సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభకు తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే,జనగామ జిల్లా సిపిఐ కార్యదర్శి సి. హెచ్ రాజారెడ్డి అన్నారు. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రజాగర్జన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం శతకోటీశ్వర్ల దాసులుగా, రైతు కార్మికుల వ్యతిరేకిగా మారి, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ శతకోటీశ్వర్లకు అతి తక్కువ ధరలకు అమ్మతుందని, ప్రభుత్వ రంగ సంస్థల్ని తెగ అమ్మడం, మరోవైపు అధికార దాహంతో మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఈ ప్రభుత్వం తెలంగాణ విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు రాజకీయ కుట్రలతో అమలు చేయకపోవడం దారుణ మన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం వంటి సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చి 25వ తేదీన ప్రారంభమైన ప్రజా పోరుబాట యాత్ర, ఇంటింటికి సిపిఐ నినాదంతో ప్రజా సమస్యలపై ప్రజల్ని కదిలిస్తూ పాదయాత్రల ద్వారా కార్నర్ మీటింగ్ల ద్వారా బహిరంగ సభలు తెలంగాణలోని 33 జిల్లాలలో కేంద్రాల్లో బీజేపీ పార్టీ వైఖరిని, రాష్ట్రంలో హామీలు ఇచ్చిన ప్రజా సమస్యలు పరిష్కారం చేయని రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, ఎండగడుతూ తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ తో పోరాట కార్యక్రమాల ప్రాధాన్యత యిస్తున్నమన్నారు. లక్షలాది మంది ప్రజల్ని ఉద్యమంలోకి తీసుకువచ్చి, వేలాది మంది కార్యకర్తలని ఈ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనే విధంగా చేసి, పోరాట బాట ద్వారానే సమస్యలు





పరిష్కారం చేసుకోవచ్చని చైతన్య పరిచిన ఈ పోరుబాట రెండు నెలల 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా జైత్రయాత్ర చేసి చివరి బహిరంగ సభగా జూన్ 11వ తేదీ న విప్లవ పోరాటాల గడ్డయిన కొత్తగూడెం పట్టణంలో ముగింపు బహిరంగ సభ ఏర్పాటు చేశారని, ఈ బహిరంగ సభకు సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్సు లు, కామ్రేడ్ నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంలేని సాంబశివరావు, గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. లక్షలాది మందితో జరిగే బయటి బహిరంగ సభకు జనగామ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా ప్రజలకు, కార్యకర్తలకు రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, చామకూర యాకూబ్, కామెడీ మల్లయ్య, మోటే శ్రీశైలం, దయ నగేష్, చల్లోజు మల్లేశం, గుండెల్లి రాజు, గొలనుకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓగులాపూర్‌లో గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం

### నీళ్ల బిందెలతో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు

**చిగురుమామిడి జూన్ 06 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో ఈనెల 7న పునః ప్రతిష్ట చేసే గ్రామదేవతల విగ్రహాలకు మంగళవారం మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల బిందెలతో వచ్చి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అర్చకుల మంత్రోత్సవాల మధ్య గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జలాభిషేకం నిర్వహించారు. కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం నిర్వహించే (బొడ్రాయి) గ్రామదేవతల పునః ప్రతిష్టకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు కోరారు. హోమం పూజ, కుంకుమ పూజ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. బొడ్రాయి జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, రిటైర్డ్ అధికారి తాటిపల్లి ఈశ్వరయ్య, వార్డు సభ్యుడు బద్దం సంతోష్ రెడ్డి, బద్ద మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి,





శ్రీనివాస్ రెడ్డి, గట్టు మధు, అంజయ్య, బీరయ్య, లక్ష్మణ్, జెల్లా రాజయ్య, ముంజ రాజయ్య, దొడ్ల రాజు, ముస్కు మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బూడిద సదాశివ, బద్ధం ప్రవీణ్ రెడ్డి, నారాయణరెడ్డి, ఉల్లి శ్రీనివాస్ గౌడ్, ఉల్లి విగ్నేష్, శంకర్, సతీష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులు

**జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు):** స్థానిక ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్







స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో ప్రస్తుతం సెకండ్ ఇయర్ పూర్తిచేసుకుని ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ సెషన్స్ ద్వారా నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టాస్క్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని ఒక సంకల్పంతో ప్రతిరోజు ఉదయం 9:30 నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ఒక విద్యార్థి చదువుతో పాటు ఉద్యోగ సాధనకు కావలసిన మెలకువలపైన ప్రత్యేక శిక్షణ అందిస్తూ కమ్యూనికేషన్స్ స్కిల్స్ టీం వర్క్ లీడర్షిప్ క్వాలిటీస్ పర్సనాలిటీ డెవలప్మెంట్ ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూస్ లాంటి నైపుణ్యాలను ఒక ప్రత్యేక కార్యక్రమంగా వీరికి అందించడం జరిగింది. గత ఆరు రోజులుగా జరిగిన శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నేర్చుకున్న అనుభవాలను ఎంతో చక్కగా తెలుపుతూ విద్యార్థి దశ అంటే కేవలం చదివే కాదు చదువుతోపాటు సమాజ శ్రేయస్సు కోరే ఒక విద్యార్థిగా వారి తల్లిదండ్రులకు ఒక గౌరవాన్ని తెచ్చే విధంగా ఉండాలని గత ఆరు రోజులలో నేర్చుకున్న అంశాలను తన నిత్యజీవితంలో పాటిస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఇంత చక్కటి ప్రోగ్రామ్ను అందించినందుకు టాస్క్ రిలేషన్షిప్ మేనేజర్ ఐలినేని గంగాప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గోపు మునీందర్ రెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ అబ్దుల్ రషీద్, ట్రేనర్స్ శ్రీహరి, ఒమాజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రూ.1లక్ష సబ్సిడీ రుణాలకై ఆన్లైన్ దరఖాస్తులు

### జూన్ 9న లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం

**ఎల్కతుర్తి జూన్ 06 (ప్రజామంటలు):** తెలంగాణ కులవృత్తి దారులకు రూ. 1 లక్ష సబ్సిడీ రుణాల కోసం WWW TS OBMMSBC. cgg.gov.in ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు షురూ ఈ నెల 9న లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం కేసిఆర్ ఆన్లైన్ ఓపెన్ అయ్యింది. తక్షణమే రజకులు కూడా మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. కావలసిన పత్రాలు: 1. ఆధార్ కార్డు 2. కులం సర్టిఫికేట్ 3. కొత్త ఆదాయ సర్టిఫికేట్ 2023, 4. నివాస ధృవ పత్రం, 5. రేషన్ కార్డు, 6. ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో.







## లింగంపేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

### పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల అర్బన్ జూన్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ లింగంపేటలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ పార్టీకీ అభ్యర్థులే లేరని మంత్రి పేర్కొనటం విడ్డూరంగా ఉందని. పార్టీలో టికెట్లు కావాలనే వారితో పోటీ అధికంగా ఉందన్నారు. భా.రా.స. నియంతృత్వ ధోరణితో వ్యవహిరస్తుందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 80 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మన ఇంటికే మన సంజయ్

**కోరుట్ల టౌన్ జూన్ 06 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తనయుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ చేపట్టిన మన ఇంటికే మన సంజయ్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 3వ వార్డ్, మాదాపూర్ కాలనీలో పాదయాత్ర చేశారు.





ముందుగా కాలనీలోని భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజల అనంతరం కాలనీలో తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను ఎంతో ఓపికతో వింటూ మీకు నేను ఉన్నాను అనే భరోసాను కలిపిస్తూ ముందుకు సాగాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ వార్డ్ కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మి నారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, సాయిని రవీందర్, విలాసాగర్ రవి, నడిగడ్డ రాజు, కటుకం సునీల్, శంకర్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లెడ ప్యాక్స్ చైర్మన్ ఔధర్యం

### నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

**జగిత్యాల రూరల్ జూన్ 06: (ప్రజామంటలు):** నిరుపేద యువతి వివాహానికి రూ.10 వేలు ఆర్థిక చేయుతనందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు కల్లెడ పీఏసిఎస్ (ప్యాక్స్ ) చైర్మెన్ సందీప్ రావు. వివరాల్లోకి వెళితే జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన సుద్దాల భీమయ్య - రాజవ్వ దంపతుల కుమార్తె జల వివాహం త్వరలో జరగనుంది. కాగా యువతికి తండ్రి లేకపోవడం, తల్లి రాజవ్వ సైతం అనారోగ్యంతో బాధ పడడడంతో కుటుంబం పరిస్థితి చూసి చలించిన చైర్మెన్ సందీప్ రావు పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలతో పాటు, యాభై కిలోల బియ్యంను



తన వంతుగా కుటుంబానికి అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఆయన వెంట మంచాల గంగన్న, రాజేశం, గొల్ల శ్రీను, మల్లయ్య, వార్డ్ మెంబెర్ గాలిపెల్లి అంజి పావని, సురేష్, వెంకటేష్, ఆనందం తదితరులున్నారు.

### పేద యువతి పెళ్లికి

## డా. శైలేందర్ రెడ్డి చేయూత

**జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు):** నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ యువతి వివాహానికి మేం ఉన్నామంటూ బీజేపీ నాయకులు డా. శైలేందర్ రెడ్డి అండగా నిలిచారు. రాయికల్ మండలంలోని కొత్తపేట



గ్రామానికి చెందిన గౌడ కులానికి చెందిన గరిపెల్లి భూమయ్య- లక్ష్మి దంపతులు నిరుపేదలు. వీరి కుమార్తె వివాహం నిశ్చయమైంది. తండ్రి, తల్లి నీడలో బ్రతుకుతున్న నిరుపేద యువతిని పెండ్లి చేసుకోవడానికి కొందరు ఒప్పుకున్నారు. ఈ విషయం తెలిసిన డా. శైలేందర్ రెడ్డి పెండ్లిలో లోటు ఉండరాదని భావించి అండగా నిలిచి ఆర్థిక చేయితను అందించారు. అలాగే గొంతు క్యాన్సరుతో బాధపడుతున్న పెండ్లి కూతురు తల్లి చికిత్సకు అయ్యే ఖర్చులను భరిస్తానని డా. శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన దయా గుణాన్ని గుర్తించిన కొత్తపేట గ్రామ ప్రజలు వెన్నోట శైలేందర్ రెడ్డి సేవను మెచ్చుకున్నారు.

# అధికార పార్టీల మేకపోతు గాంభీర్యం!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రోజురోజుకూ పెరిగిపోతోంది. తాము చేస్తున్నదే అభివృద్ధి అని అధికారంలో ఉన్న జగన్, కెసిఆర్‌లు పదేపదే చెబుతున్నారు. ఇలాంటి అభివృద్ధి ఎక్కడా లేదని చెబుతున్నారు. దమ్ముంటే గుజరాత్‌లో చూపాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. తోడేళ్లంతా ఒక్కటిగా దాడికి వస్తున్నాయని ఇటీవలి కాలంలో ఎపి సిఎం జగన్ పదేపదే విపక్షాలపై విరుచుకు పడుతున్నారు. విపక్షాలంటే టిడిపి, జనసేన మాత్రమే. ఈ రెండు పార్టీలు కలవడాన్ని..కలిసి పోటీ చేయడాన్ని కూడా వైసిపి జీర్ణించుకునే స్థితిలో లేదు. అందుకే దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయమని సవాళ్లు విసరుతున్నారు. ఇక గతేడాదిగా కెసిఆర్ చెబుతున్న సంచలనం ఎలా ఉండబోతున్నదో తెలియడం లేదు. కేసీఆర్ కుంభకోణాన్ని బద్దలు కొడదామని బిజెపి నేతలు చేస్తున్న మాటలు కూడా ఉత్తివే అని తేలింది. లిక్కర్ కేసులో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదు. అయితే రాజకీయ ఎత్తుగడలు వేయడంలో కేసీఆర్ దిట్ట. అందుకే ఆయన ఎక్కడా చిక్కడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ తన ప్రత్యర్థులుగా తలపడుతున్నంత కాలం తన అధికారానికి ఢోకా ఉండదన్న ధీమాలో ఉన్నారు. అలాగే కెసిఆర్‌ను ఢీకొనే సత్తాను ఇప్పుడు బిజెపి కోల్పోయింది. కర్నాటకలో ఓటమితో పాటు, లిక్కర్ కేసులో ఎలాంటి పురోగతి కూడా లేకపోవడంతో బిజెపి మాటలకు విలువ లేకుండా పోయింది. అందుకే తెలంగాణలో కేవలం ఇక కొంతయినా ఆదరణ ఉంటే అది కాంగ్రెస్‌కు అని చెప్పకతప్పదు. జగన్‌కు కేవలం టిడిపి, జనసేనల నుంచే ముప్పు ఉంది. అక్కడ బిజెపి, కాంగ్రెస్‌లకు అడ్రస్ కూడా లేదు. దీంతో జగగన్ తన విమర్శలను ఈ రెండు పార్టీలపైనే పెట్టారు. మరోవైపు తెలంగాణలోని ఆంధ్రా మూలాలు ఉన్నవారిని తనవైపు తిప్పుకోవడానికి కేసీఆర్ ఎత్తుగడ వేశారు. దీంతో ఎపిలో కూడా కలసి వస్తుందన్న భావనలో ఉన్నారు. పివిని, ఎన్టీఆర్‌ను ఈ మధ్య కీర్తిస్తున్నారు. దీంతో కాంగ్రెస్, టిడిపి ఓట్లను కొట్టేయాలన్న మాస్టర్ ప్లాన్ వేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టీఆర్ఎస్ ముఖ్యులు వరసుగా రెండో ఏడు కూడా ఎన్టీఆర్ ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఎన్టీఆర్‌ను సొంతం చేసుకోవడం ద్వారా సెటిలర్ల మనసు గెలుచుకోవాలన్నది ఆలోచన కావొచ్చు. మరో వైపు ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారంలోకి రావడానికి కేసీఆర్ కూడా కారణమని వారు బలంగా నమ్ముతు



న్నారు. అలాగే ఓటుకునోటుతో కెసిఆర్ చంద్రబాబును దెబ్బకొట్టారు. రాజకీయంగా ఎత్తువు వేస్తూ పోతున్న కెసిఆర్‌కు ఇప్పటివరకు ఎలాంటి ఎదురుదెబ్బలు తగలలేదు. కానీ కాంగ్రెస్,బీజేపీల నుంచి ముప్పు మాత్రం తొలగలేదు. కర్నాటక ఎన్నికల ఫలితాల తరవాత మెల్లగా సమీకరణాలు మారుతున్నాయి. కాంగ్రెస్ ఈ విషయంలో లబ్ది పొందే ఛాన్స్ ఉంది. ఇప్పుడు ఈ రెండు పార్టీలకు ఇంతకాలం దూరంగా ఉంటున్న కొంతమంది బలమైన నాయకులు అదనుకోసం ఎదురుచూస్తున్నారు. ఇకపోతే కేంద్రంతో సఖ్యంగా ఉన్నా పోలవరం లాంటి విషయాల్లో జగన్ గట్టిగా ఫలితం రాబట్టలేక పోతున్నారన్న భావన ఉంది. ఈ పరిస్థితిలో జగన్ స్థానంలో ఇతరులు ఉంటే రాష్ట్రానికి కావాల్సిన పనులు సాధించుకునే వారని అంటారు. జగన్ నాలుగేళ్ల పాలన పూర్తిచేసుకుని ఐదో ఏట అడుగుపెట్టారు. ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకూ, మంత్రుల పర్యటనలకు ప్రజల నుంచి అక్కడక్కడా నిరసనలు ఎదురవుతున్నాయి. జగన్ ప్రభుత్వంను ఇంటికి పంపిచాలని జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పట్టుదలగా ఉన్నందున ఆయనతో పాటు టిడిపితో పొత్తుపెట్టుకుని పోతుందన్న వాదనలు ఉన్నాయి. అడిగిందే తడవుగా అప్పులు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రచారం బీజేపీపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. కుటుంబ రాజకీయాలు, అవినీతి గురించి మాట్లాడే ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల అవినీతిపై పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ అవసరాల కోసం మోదీ కూడా లోపాయకారిగా మద్దతు తీసుకుంటున్నారా అన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు అవినీతి కేసులలో ఇరుక్కున్న వారిపై విచారణ త్వరితగతిన పూర్తికాకుండా ఏళ్ల తరబడి సాగుతుండటం కూడా మోడీ విధానాలపై అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుతానికి గౌతం అదానీ అవినీతిపైనా చర్చ సాగుతోంది. ఆదానికి వ్యతిరేకంగా దేశమంతా ఉద్యమించింది. ఈ సందర్భంగా జగన్ కూడా అతడికి అండగా పోర్టులు అప్పగించడాన్ని ప్రజలు జీర్ణించుకోవడం లేదు. మొత్తంగా ఇటు కవిత, కెసిఆర్ అక్రమాలపై పెద్దగా స్పందన రావడంలేదు. జగన్ అవినీతి కేసులు కూడా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో అటు జగన్, ఇటు కెసిఆర్‌లపై చర్యలు తీసుకోకుండా ఉండడంపై సాధారణంగానే కాంగ్రెస్‌కు కలసి వస్తోంది. ఇదే విషయాన్ని నిలదీస్తున్నది. జగన్ మోడీ, కెసిఆర్ మోడీ అంతా ఒక్కటే అన్న నినాదాన్ని ఎత్తుకుంది. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అన్న ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తోంది. దీంతో రానున్న కాలంలో అవినీతి కేసుల్లో విచారణ జరక్కపోతే కాంగ్రెస్ వాదననే ప్రజలు నమ్ముతారు. ఇలా నమ్మాలనే కాంగ్రెస్ కోరుకుంటోంది. దీంతో అటు ఎపిలో టిడిపిక, ఇటు తెలంగాణలో కాంగ్రెస్‌కు రాజకీయంగగా లబ్ది చేకూరే అవకాశం ఉంది.

# సైద్ధాంతిక నిబద్ధతకు నిలువుటద్దం చంద్ర రాజేశ్వరరావు

### జూన్ 7...బొల్లిముంత శివరామకృష్ణ వర్ధంతి

బొల్లిముంత శివరామకృష్ణ (నవంబరు 27, 1920 – జూన్ 7, 2005) అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత, ఉపాధ్యాయుడు, హార్మోనిస్టు, నటుడు, గాయకుడు, కవి, కథారచయిత, నవలాకారుడు, బుర్రకథా, హరికథా రచయిత, జర్నలిస్టు, సినిమా రచయిత, అభ్యుదయ రచయితల సంఘం నాయకుడు, రాజకీయ కార్యకర్త, నిబద్ధత గల కమ్యూనిస్టు నేత. తెలుగు సాహితీ లోకంలో ఆయన నిశ్శబ్ద విప్లవం, మార్క్సిస్టు గాంధీ అని గుర్తింపు పొందారు.

1920 నవంబరు 27వ తేదీన గుంటూరు జిల్లా వేమూరు మండలం, చదలవాడలో మంగమ్మ, అక్కయ్య దంపతులకు జన్మించిన శివ రామకృష్ణ ప్రాథమిక, మాధ్యమిక విద్య తమ స్వగ్రామంలో కొనసాగించి, గుంటూరులో హయ్యర్‌గ్రేడ్ శిక్షణ పూర్తి చేశారు. అక్కడ విద్యార్థి ఉద్యమంతో, ఆ తర్వాత చదలవాడలో ఉద్యోగంలో చేరిన పుడు కమ్యూనిస్టు ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. ఆ



రోజుల్లోనే ఆయన 'దేశం ఏమయ్యేట్టు?', 'వ్యక్తి స్వాతంత్ర్యం' వంటి కథలు రాసి ప్రచురించారు.సంస్కృతాన్ని, సంగీతాన్ని స్వయం కృషితో నేర్చుకున్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల పిల్లలకు విద్యాబోధన చేశారు. బొల్లిముంత 16వ ఏట రచించిన ఏటొడ్డు కథ చిత్రాంగి పత్రికలో అచ్చయ్యింది. అది ఆయన తొలిరచన.1936లో మద్రాసు నుండి వెలువడే 'చిత్రాంగి' పత్రికలో తన తొలి కథ 'ఏటొడ్డు' ప్రచురించారు.

1945లో తన ఉపాధ్యాయ వృత్తిని వదలి వ్యవసాయ కార్మిక సంఘం లో చేరి చల్లపల్లి రాజాకి వ్యతిరేకం గా సాగిన భూపోరాటంలో పాల్గొ న్నారు. ఆ పోరాట అనుభవాల తోనే తొలి రాజకీయ నవల మృత్యుం జయులు రాశారు. నగారా అనే పత్రిక నడిపారు. బెంగాల్ కరవుపై బుర్రకథ రాశారు. 'రైతుబిడ్డ' హరికథ రాశారు.

పార్టీ పనులమీద తిరుగుతూ మునగాల పరగణాలోని జగ్గయ్య పేటకు వెళ్ళి రావడం జరుగుతూ ఉండేది. అక్కడే తెలంగాణ పోరాటం గూర్చి వినడం ద్వారా ఉత్తేజితుడైన యువకుడు బొల్లి ముంత ఇరవై ఏడేళ్ళ వయసులో 'మృత్యుంజయులు' నవల రాశారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1946–51 మధ్య అర్ధ దశాబ్ద కాలం పాటు తెలంగాణ రైతులు సాయుధులై దోపిడీ వర్గాల మీద తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటులో కవులు, రచయి తలు, కళాకారులు ఎంతోమంది భాగస్వా ములయ్యారు.

1946లో తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైతే, సదరు పోరాటానికి తొలి అక్షర రూపంగా, ఆ పోరాటం వస్తువుగా 1947లో 'మృత్యుంజయులు' నవల అచ్చయింది. 1947 అక్టోబరు 25న విడుదల చేశారు. తెలంగాణ ప్రాంత స్థితిగతులను సహజంగా, యథాతథంగా చిత్రించిన ఆ నవల విశేష ఆదరణ పొందింది. నైజాం రాజ్యంలో నాటి పరిస్థితుల్ని, దేశముఖులు, పటేళ్ళ ఆగడాల్నీ: సామాన్య ప్రజలు ముఖ్యంగా గ్రామీణ రైతాంగ ప్రజానీకం అనుభవిస్తున్న కష్టాల్నీ, యువకుల్లో తలెత్తుతున్న తిరుగుబాటు ధోరణుల్నీ అక్షరీకరించిబీ ఇక్కడి ప్రజల్లో చైతన్యాన్నీ, బైటివారిలో సంఘీభావాన్ని రేకెత్తించి. ఉద్యమ దిశగా జనాన్ని సమాయత్తం చేయడం ఆ నవల రచనా నేపథ్యం. దేశంలో ఇతర ప్రాంతాల్లో రైతులు పంటలు పండించు కున్నందుకు శిస్తులు చెల్లిస్తే, తెలంగాణలో నాడు శిస్తులు కట్టడానికి మాత్రమే పంటలు పడించాల్సిన దుర్భర స్థితిని సహజంగా చిత్రించింది మృత్యుంజయులు నవల. పాలకుల నిరంకుశ పాలనను సహించ లేక, అనుదినం చస్తూ బతకడం కన్నా, భావి తరాల భవిష్యత్తు కోసం చావడానికి సైతం సిద్ధమై, పోరాటంలో నేలకొరిగిన వీరులే మృత్యుంజయులు. నవలలోని ముఖ్య పాత్రలన్నీ పోరాటంలో వీరమరణం పొందడం జరుగుతుంది. తెలంగాణ పోరాట కాలంలో వెలువడిన తొలి నవలగా, ఒక చారిత్రక అవసర నేపథ్యంలో , ప్రజా పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే నవలగా తెలుగు సాహిత్యంలో మృత్యుంజయులు నవల సుస్థిర స్థానం పొందింది. ఆ తర్వాత గంగినేని 'ఎర్రజెండాలు', వట్టికోట 'ప్రజల మనిషి', 'గంగు', మహీధర రామ్మోహనరావు 'ఓనమాలు', మృత్యు నీడల్లో', తిరునగరి 'సంగం' వంటి నవలలు వెలువడ్డాయి.

బొల్లిముంత క్రమంగా ప్రజారంగాన్ని వదిలి 1960లో మద్రాసు సినిమా రంగంలోకి ప్రవేశించారు. ఆచార్య ఆత్రేయకు ఘోస్ట్ రైటర్‌గా కలిసి ఉంటే కలదు సుఖం, కలిమి లేములు మొదలైన అనేక చిత్రాలకు సంభాషణలు రాశారు. ఆత్రేయ దర్శకత్వంలో రూపొందిన వాగ్దానం చిత్రానికి సహరచయితగా తెరపైకెక్కారు. నాటి నుంచి బి.ఎస్.నారాయణ దర్శకత్వం వహించిన చిత్రాలన్నింటికీ బొల్లిముంత సంభాషణలు రచించారు.1968లో విశాలాంధ్ర ప్రారంభించిన ప్రతిభ వారపత్రికకు సంపాదకుడయ్యారు. దర్శకుడు వి.మధుసూదనరావు చిత్రాలకు ఎన్నిటికో సంభాషణలు రాశారు. ఆయన రాసిన దాదాపు యాభై సినిమాల్లో మనుషులు మారాలి, ప్రజా నాయకుడు వంటి సీరియస్ సినిమాలేకాక శారద, కళ్యాణ మంటపం, మూగకు మాటొస్తే, విచిత్రబంధం వంటి సెంటిమెంట్ ప్రధానమైన చిత్రాలు కూడా ఉన్నాయి. నాటకాల్లో హార్మోనియం వాయించారు. స్త్రీ పాత్రలు ధరించారు. బొల్లిముంత 'ప్రజాపక్షం' మాసపత్రికకు సంపాదకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అరసం నిర్మాణంలో ఒకరు. నమ్మిన సిద్ధాంతాల పట్ల జీవిత పర్యంతం నిబద్ధత కలిగిన అభ్యుదయ మానవతావాది బొల్లిముంత జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యం తర తరాలకూ స్ఫూర్తిదాయకం. 2005 జూన్ 7న బొల్లిముంత ఈ లోకం వీడి వెళ్ళారు.జేశ్వరరావు జయంతి

***

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యునిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హెూదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు.

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చంద్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితో నైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్ధించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన.

పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి, దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు.

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరఫున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు.

రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి.అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు.

తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు.

కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు... ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు.

భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూ ఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం.

ఆయన ఢిల్లీ వెళ్ళినా,ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యాలయాల్లోనే బస చేయడం, తన బట్టలను తానే ఉతు క్కోవడం నిరాడంబర జీవితం తానికి ప్రబల నిదర్శనాలు. అక్టోబర్ విప్లవం 60వ వార్షికోత్సవాల సందర్భంగా భటిండాలో జరిగిన పార్టీ మహాసభలో ఆమోదించిన తీర్మానం చరిత్రాత్మకమైనది. రాజేశ్వరరావు సోవియట్ యూనియన్‌లో గోర్బాచెవ్ ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం, కాంట్రాక్ట్ సేద్య విధానాలను రాజేశ్వరరావు సమర్ధించారు.

సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత సంభవించిన పరిణామాల పట్ల ఆయన చివరి రోజుల్లో ఎంతో కలత చెందారు.

ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందేవారు.

ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా,1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## చందనం

చంపక అరణ్యంలో చందనం అనే కోతి ఉండేది. ఆకోతికి తల్లిద్వారా వైద్యవిద్య అబ్బింది. చందనానికి వైద్యం తెలియడం వల్ల మంచి గుర్తింపు ఉండేది.

చందనంతో నాలుగు కోతులు స్నేహంగా ఉండేవి. అవి ఎంతో కలిసిమెలిసి ఉండేవి. ఆ అడవిలో ఒక ఎలుగుబంటు కూడా వైద్యం చేసేది.

ఒకసారి ఆ అడవికి రాజైన సింహం తండ్రికి ముసలితనం వల్ల ఆరోగ్యం చెడింది. సింహం చందనానికి కబురంపింది. చందనం వచ్చి వైద్యసేవలు అందించింది. కానీ ఫలితం లేకపోయింది. తండ్రి మరణించడంతో మృగరాజుకు కోపం వచ్చింది. ముసలితనం వల్ల కోలుకోలేదు. నాప్రయత్న లోపం లేదని కోతి విన్నవించుకున్నా సింహం వినిపించుకోలేదు.

"నీ చేతకాని తనంవల్ల ఇలా జరిగింది. నీచేతకాదని ముందే చెప్పిఉంటే ఎలుగుబంటును పిలిపించి వైద్యం చేయించేదాన్ని.



ఇకముందు నువ్వు ఈఅడవిలో వైద్యం చేయవద్దు" అంటూ కోతిని అవమానకరంగా మాట్లాడిందిసింహం.

ఈవిషయం అక్కడేఉన్న నక్కద్వారా అడవిలో జంతువులకు తెలిసింది. మృగరాజు కోపానికి, నిరాదరణకు గురయిన చందనాన్ని మిత్రులు ఓదార్చకపోగా పలకరించనుకూడా లేదు. చందనంఆఅడవిలో ఉండలేక అడవి వదిలి వెళ్లిపోయింది.

కొంతకాలం తర్వాత చందనానికి మిత్రులను చూడాలనిపించి వచ్చింది. ఏసహాయం కోసమో వచ్చి ఉంటుందని అవి పలకరించలేదు. తాను పొరుగున ఉన్న కపిల అరణ్యంలో ఉంటున్నానని చెప్పింది చందనం. వాటి క్షేమసమాచారాలు అడిగింది. అవి పలకలేదు. చందనం నొచ్చుకొని వెళ్లిపోయింది.

ఒకసారి నాలుగుకోతుల్లో పవనం అనే కోతికి జబ్బు చేసింది. ఎలుగుబంటి ఎంత ప్రయత్నించినా నయం చేయలేకపోయింది. వాటికి చందనం గుర్తుకొచ్చింది. తాము చందనాన్ని చిన్నచూపు చూసిన తీరు గుర్తుకొచ్చింది. 'చందనం తమను పలకరిస్తుందా?' అనే సందేహంతోనే పవనాన్ని చందనం ఉంటున్న అడవికి తీసుకెళ్లాయి. వాటికి ఒక పెద్దపులి కనిపిస్తే తాము చందనం మిత్రులమని చెప్పి చందనం గురించి ఎక్కడ ఉంటుందని వివరాలు అడిగాయి.

"చందనం ఈఅడవిలోకి వచ్చిన సమయానికి మా సింహం రాజు వీపుపైన రాక్షసపుండు పుట్టి చాలాకాలంగా బాధపడుతోంది. ఇక్కడున్న ఇద్దరు వైద్యులు బాగుచేయలేకపోయారు. విషయం తెలుసుకున్న చందనం కోతి మా మృగరాజును కలిసి పుండును పరీక్షించి, ఏవేవో ఆకుపసరులు వాడి అతితక్కువకాలంలో రాక్షసపుండును నయం చేసింది. ఎంతోకాలంగా ఉన్న తనబాధను పోగొట్టిన చందనంకోతిని మామృగరాజు ఆస్థానవైద్యురాలిగా నియమించింది. సింహంరాజుకు ఇచ్చే గౌరవాన్ని చందనం కోతికి కూడా ఇవ్వాలని జంతువులను ఆజాపించింది"అని చెప్పింది పులి. అనారోగ్యంతో ఉన్న పవనాన్ని తన వీపుపై ఎక్కించుకుని చందనం వద్దకు తీసుకెళ్లింది. ఉన్నతస్థానంలో ఉన్న చందనం తమను అవమానించి పంపుతుందేమో అని నసుగుతూ నాలుగుకోతులు దగ్గరకెళ్లాయి. చందనం వాటిని చూసి క్షేమ సమాచారాలడిగింది. వాటిరాకకు కారణం తెలుసు కుంది. పవనాన్నిపరీక్షించి తాను నయంచేస్తానని ధైర్యం చెప్పింది. చందనం పవనం ఆరోగ్యం కుదుటపడే వరకూ నలుగురుమిత్రులకూ సకలసౌకర్యాలు కల్పిం చింది. ఆరోగ్యం కుదుటపడ్డాక చంపకఅరణ్యానికి వెళ్లటానికి నాలుగుకోతులూ ప్రయాణమయ్యాయి.

"మిత్రమా!మేము నీకున్న గుర్తింపును చూసి నీకు దగ్గరయ్యాము. మృగరాజు వద్ద, జంతువులవద్ద నీగుర్తింపు తగ్గగానే ముఖం చాటేశాము. నీవు ఈఅడవిలో ఉన్నత స్థాయిలో ఉండికూడా మమ్మల్ని చూడటానికొచ్చావు.

ఏసహాయంకోసం వచ్చావో అని నిన్ను పట్టించుకోలేదు. అవేవీ మనసులో పెట్టుకోకుండా నిస్వార్థంగా ఈరోజు ఎంతో ఆదరించావు. మమ్మల్ని క్షమించు. ఉన్నప్పుడూ లేనప్పుడూ మిత్రులను, బంధువులను సమంగా చూడాలని నీమంచి మనసుతో మాకు తెలియజెప్పి మాకళ్లు తెరిపించావు. "అని క్షమాపణ కోరి నాలుగుకోతులు వెళ్లిపోయాయి.

**– డి. కె. చదువులబాబు.**
**ప్రొద్దుటూరు. 9440703716.**

# వైసిపిలో ముందస్తు ఎన్నికల భయం

### మహానాడు మేనిఫెస్టోతో వణుకు
### అందుకే ముందస్తుకు వెళ్లేది లేదంటూ ప్రకటనలు
### ఘాటు విమర్శలు చేసిన వర్ల రామయ్య

**అమరావతి,జూన్6(ప్రజామంటలు):** ముందస్తు ఎన్నికలకు వైసీపీ ఎందుకు భయపడుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. ఆ పేరు చెబితేనే నేతలు ఎందుకు గజగజ వణుకుతున్నారని అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లమని మంత్రి పెద్దిరెడ్డి చెప్పడం.. జగన్ భయపడి.. తోకముడిచినట్లు కాదా అని అన్నారు. మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో చూచి సీఎం జగన్.. వైసీపీ నేతలు భయపడిపోతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. వై నాట్ 175 అన్న జగన్ ప్రగల్బాలు ఏమయ్యాయి? కుప్పం కొడతామని డాంబికాలు పలికారు ఏమైంది? ఇప్పుడేమో ఎన్నికలపై ఎందుకు పేద, బీద పలుకులు పలుకుతున్నారు? భయపడ్డారా? వైసీపీ మళ్లీ గెలిచే అవకాశం లేదని గ్రహించే ఒక్క రోజు కూడా అధికారాన్ని వదులుకోమని ముఖ్యమంత్రి లాంటి పెద్దిరెడ్డి అంటున్నారు. 4 ఏళ్లకే జగన్ పాలన గురించి ప్రజలకు అర్థమైంది. వైనాట్ 175 కాదు.. కనీసం ప్రతిపక్ష హోదా దక్కే పరిస్థితి లేదని గ్రహించినట్లున్నది. పెద్దిరెడ్డి సామ్రాజ్యంలో జగన్ వేలు పెట్టలేరు? పెద్దిరెడ్డిది ముఖ్యమంత్రి స్థాయి కాదని జగన్ చెప్పగలరా? కేంద్ర పెద్దలను చంద్రబాబు కలవడంతో జగన్.. ఆయన బృందం బెంబేలెత్తిపోతున్నారని ఎద్దేవా



చేశారు. జగన్ ఆటలు ఇక సాగవు. అన్ని విషయాల్లోనూ జగన్ పీకల్లోతు కూరుకుపోయారు. రెండు కోట్ల రిస్ట్ వాచ్ వాడే వ్యక్తి, రూ. 4 వేలు ఖరీదైన వాటర్ బాటిల్ తాగే వ్యక్తి. లక్షా 40 వేల రూపాయలు చెప్పులు ధరించే జగన్ పేదవాడా? 2004 కంటే ముందు పేదవాడుగా ఉన్న జగన్. 2019 తర్వాత అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా ఎలా రూపాంతరం చెందారని ప్రశ్నలు సంధించారు. శిఖండి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ వేల కోట్లు అక్రమంగా సంపాదించింది నిజం కాదా? అవినీతి సొమ్మును కాపాడుకునేందుకే జగన్ పార్టీ పెట్టారు తప్ప ప్రజాసేవ కోసం కాదన్నారు. 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసినప్పుడే జగన్ పతనం ప్రారంభమైంది. ఆయన ధనికపక్షం అని తెలిసి పోయింది. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసిన అనంతబాబుకు అండగా నిలబడినప్పుడే జగన్‌కి దళితులు దూరమయ్యారు. ఆయన ధనిక పక్షమని గ్రహించారు. వైసీపీది ధనికపక్షం.. తెలుగుదేశం పార్టీది పేదల పక్షం. పేదవాడికి కూడు, గుడ్డ, నీడ ఇచ్చేందుకు స్థాపించబడిన పార్టీ తెలుగుదేశం. అక్రమ సంపాదన కాపాడుకునేందుకు ఏర్పడిన పార్టీ వైసీపీ పార్టీ. రాబోయే రోజుల్లో అంబానీ, ఆదానీ, టాటాను తలదన్నే ధనికుడిగా మారనున్న జగన్ ఏ రకంగా పేదల పక్షమో తెలియజేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. పేదల పేరు చెప్పి అప్పనంగా దోచుకోవడం ప్రజలు గ్రహించారని అన్నారు. పేదలు దూరం కాడం కాదు..ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వర్ల అన్నారు.

# రాష్ట్రంలో పారదర్శకంగా పారిశ్రామిక అనుమతులు

### టీఎస్ ఐపాస్ లాంటి విధానం అమెరికాలో కూడా లేదు
### తెలంగాణ పారిశ్రామిక ప్రగతి కార్యక్రమంలో కెటిఆర్

**యాదాద్రి భువనగిరి,జూన్6 (ప్రజామంటలు):** రాష్ట్రంలో పరిశ్రమలకు అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానం అమెరికాలో కూడా లేదని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అత్యద్భుతంగా పురోగతి సాధించిందని తెలిపారు. పర్యావరణం, పరిశ్రమల రంగాల్లో అద్భుతమైన ప్రగతి జరిగిందన్నారు. తెలంగాణలో సమగ్ర, సమత్యులత, సమ్మిళిత అభివృద్ధి జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.

పరిశ్రమల ఏర్పాటులో అత్యంత పారదర్శకంగా అనుమతులు ఇస్తున్న రాష్ట్రం మన తెలంగాణ మాత్రమే అని గుర్తు చేశారు. టీఎస్ ఐపాస్ విధానంలో 15 రోజుల్లో అనుమతులు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ. అమెరికాలో కూడా ఇలాంటి విధానం లేదు అని అక్కడి పారిశ్రామిక వేత్తలు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ చరిత్రలో మూడవ అతి పెద్ద కార్యక్రమం మన హరితహారం కార్యక్రమం అని కేటీఆర్ తెలిపారు. భవిష్యత్ తరాలకు పచ్చటి వాతావరణం అందిస్తున్నామని పేర్కొన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా పల్లెలు, పట్టణాలకు పలు జాతీయ అవార్డులు వచ్చాయన్నారు. తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారు. తెలంగాణను అవహేళన చేసిన వాళ్ళు



కనుమరుగు అయ్యారని పేర్కొన్నారు. 60 ఏండ్లలో జరగని పనిని ఈ తొమ్మిదేండ్లలో కేసీఆర్ చేసి చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇతర దేశాలకు పాఠాలు నేర్పుతుంది అని అమెరికా ఇంజనీర్లు అన్నారు. అది తెలంగాణకు దక్కిన గొప్ప గౌరవం అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# చేప ప్రసాదం కోసం ఏర్పాట్లు పూర్తి

### బత్తిన సోదరుల సహకారంతో పంపిణీ
### వెల్లడించిన మంత్రి తలసాని

**హైదరాబాద్,జూన్6 (ప్రజామంటలు):**
చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామనిమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జూన్ 9వ తేదీన మృగశిర కార్తె సందర్భంగా ఈ ప్రసాదాన్ని ఉచితంగా బత్తిన సోదరులు పంపిణీ చేయనున్నారని తెలిపారు. కరోనా వల్ల గత మూడేళ్లుగా చేప ప్రసాదాన్ని నిలిపి వేశామని.. మళ్లీ ఈ ఏడాది నుంచి చేప మందును పంపిణీ చేస్తామన్నారు. బత్తిన కుటుంబం 60 సంవత్సరాలుగా చేప ప్రసాదం పంపిణీ చేస్తోందని... చేప ప్రసాదానికి తెలంగాణ నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా లక్షలాదిగా తరలి వస్తారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 250 మంది బత్తిని కుటుంబ సభ్యులు, వాలంటీర్‌లు పని చేస్తున్నారన్నారని మంత్రి తలసాని అన్నారు. చేప ప్రసాదం ఇంటికి తీసుకెళ్లడానికి కార్తీ కౌంటర్లు కూడా పెంచినట్లు వెల్లడించారు. గోషామహల్ ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్టీసీ బస్సులు, మెట్రో సర్వీసులు, నాంపల్లి నుంచి రైల్వే సర్వీసులు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు

# గృహజ్యోతి కింద ఆంక్షలు

### కర్నాటక కాంగ్రెస్ హామీపై బిజెపి నిరసనలు

**బెంగళూరు,జూన్6 (ప్రజామంటలు):**
కర్ణాటకలో ప్రతిపాదిత విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ బెంగళూరు, కర్ణాటకలోని ఇతర జిల్లాల్లో నిరసనను కొన సాగించింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఐదు హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం



అనేక షరతులు పెట్టిందని, దీని వల్ల నిర్వాసితులకు లబ్ది చేకూరడం కష్టమని బీజేపీ ఆరోపించింది. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ సుంకాల పెంపుపై సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని నిందించింది. కాంగ్రెస్ 'ద్వంద్వ ప్రమాణం' చేసిందని పేర్కొంది. అన్ని జిల్లాల కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు ఆవులు, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. 'గృహ జ్యోతి' పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టిన తర్వాత, ప్రభుత్వం దీని కోసం అనేక షరతులు విధించిందని మంగళూరు విభాగ్ ప్రభారి, మైసూర్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్ ఉదయ్ కుమార్ శెట్టి తెలిపారు. ప్రభుత్వం తన వాగ్దానాన్ని నెరవేర్చడంలో విఫలం కావడమే కాకుండా విద్యుత్ ఛార్జీలను కూడా పెంచిందని శెట్టి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వారి అసలు రంగు బయటపడిందన్న ఆయన.. ఇది 'గృహ జ్యోతి' పథకం కిందకు రాని కుటుంబాలపై, అలాగే అదనపు యూనిట్ల విద్యుత్ వినియోగించే 'గృహ జ్యోతి' లబ్దిదారులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని శెట్టి తెలిపారు. జూన్ 6వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఉంటుందని కర్ణాటకలోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ బెంగళూరు విద్యుత్ సరఫరా సంస్థ (బెస్కామ్) తెలిపింది. దీని వల్ల బెంగళూరులోని జీబీ పాళ్య, కుడ్లు, కేఎస్ఆర్థ్ బెటాలియన్, ట్రాపికల్ ప్యారడైజ్, రిలయబుల్ వుడ్స్, వాస్తు లేఅవుట్, మారుతీ లేఅవుట్, హాళంగ సంద్ర, ఓంశక్తి లేఅవుట్, ఓంశక్తి లేఅవుట్ ప్రాంతాలు ప్రభావితమైనట్లు చెబుతున్నారు.

## ఐటి ప్రగతి కోసం
# కెటిఆర్ నిరంతర శ్రమ

### అందులో మోడీ సగం కష్టపడ్డా దేశం బాగపడేది
### పారిశ్రామిక ప్రగతి వేడుకల్లో మంత్రి వేముల ప్రశాంత్

**నిజామాబాద్,జూన్6 (ప్రజామంటలు):** మంత్రి కేటీఆర్ పడుతున్న కష్టంలో మోడీ సగం కష్టపడ్డా దేశ జీడీపీ 4 శాతం పెరిగేదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఐటి రంగంలో అగ్రగామిగా ఉండేందుకు కెటిఆర్ నిరంతరాయంగా శ్రమిస్తున్నారని అన్నారు. విదేశీ పెట్టుబడులను మెప్పించి ,ఆకర్షించి ఇక్కడికి విదేశీ కంపెనీలు రావడంలో కేటీఆర్ ది కీలక



పాత్ర అని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ కలెక్టరేట్ లో పారిశ్రామిక ప్రగతి వేడుకల్లో మంత్రి వేముల ప్రశాంత్ పాల్గొన్నారు. 3 లక్షల కోట్ల పెట్టుబడితో 20 వేల కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. దీంతో 24 లక్షల కొత్త ఐటి ఉద్యోగాలు సృష్టించబడ్డాయన్నారు. టీఎస్ఐపాస్ వల్లే రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. 2014లో 57 వేల కోట్ల ఐటీ ఎక్స్ పోర్ట్ ఉంటే నేడు 2 లక్షల 44 వేలకు పెరిగాయన్నారు. 2014లో ఐటి ఉద్యోగాలు 3 లక్షలు ఉంటే.. నేడు 9 లక్షలకు పెరిగాయన్నారు. కేటీఆర్ కృషి వల్ల ఫ్రాక్సన్ కంపెనీ తెలంగాణలో 40 వేల కోట్ల పెట్టుబడి పెట్టారని.. దీంతో లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. తలసరి ఆదాయంలో నేడు తెలంగాణ నెంబర్ వన్ లో ఉందని.. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

## సాగునీరు, మద్దతు ధర
# మా ప్రభుత్వానికి ప్రాధాన్యతలు..

### జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేస్తాం..
### నిధుల కొరత లేదు..
### గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్.

**విజయవాడ,జూన్6(ప్రజామంటలు):** జిల్లాలో రైతులకు ఖరీఫ్ కోసం సాగునీటిని ఏ ప్రభుత్వంలోనూ జూన్ నెల ప్రారంభంలోనే విడుదల చేసిన చరిత్ర లేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. కృష్ణా జిల్లా 38వ, ఎన్‌టిఆర్ జిల్లా 2వ నీటి పారుదల సలహా మండలి సమావేశం మంగళవారం నగరంలోని నీటిపారుదల సర్కిల్ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేది బుధవారం ఖరీఫ్ పంటకు కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రైతులకు స్వర్ణ యుగం లాంటిదని, వర్షాలు పుష్కలంగా కురిసి జలాశయాలన్నీ నిండు కుండలా తొణికిసలాడుతున్నాయన్నారు. పంటలు బాగా పండటం, దిగుబడి కూడా అధికంగా రావడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర లభించిందన్నారు. ఇదేవిధంగా ఈ ఏడాది కూడా దేవుని దయతో వర్షాలు సంతృప్తికర స్థాయిలో కురిసి, జలాశయాలు నిండుతాయని ఆశిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రతి ఏడాది కృష్ణా డెల్టాకు సాగు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారనే అయోమయంలో రైతులు ఆందోళనకు గురి అయ్యేవారని గుర్తుచేశారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సకాలంలో ఖరీఫ్ పంటకు సాగు నీటిని విడుదల చేస్తున్నామని, గత ఏడాది కూడా జూన్ 10వ తేదీనే కృష్ణా డెల్టాకు సాగు నీటిని విడుదల చేశామని తెలిపారు. సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని నిల్వ చేసుకునేందుకు వీలుగా కృష్ణా డెల్టాదిగువ ప్రాంతంలో రెండు బ్యారేజ్‌లు నిర్మించేందుకు అంచనాలు రూపొందించా మన్నారు. ఎగువ ప్రాంతంలో దాములూరు వద్ద బ్యారేజ్ నిర్మించేం దుకు కూడా అంచనాలు రూపొందించామని వీటికి పాలన అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు అంచనాలను సవరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి ఫలించి కేంద్రం క్యాబినేట్ సమావేశంలో తీర్మానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా శంకుస్థాపన చేసిన పోలవరం ప్రాజెక్టును ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేసి రాష్ట్ర



ప్రజలకు అంకితం చేస్తారని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలోని సాగునీటి పంపిణీలో ఏమైనా లోపాలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కృష్ణా డెల్టాకు విడుదల చేయనున్న సాగునీటి వివరాలను తెలిపారు. కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలోని సాగునీటి కాలువల మరమత్తు పనులకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసినట్లయితే ఏప్రిల్, మే నెలలోనే పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులు పూర్తి చేసుకుని జూన్ నెలలో సాగునీరు విడుదల చేసే సమయానికి కాలువలు సిద్దంగా ఉంటాయన్నారు. సమావేశంలో ఏపి స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ యం వి వి నాగిరెడ్డి, పామర్రు శాసన సభ్యులు కైలా అనీల్‌కుమార్, శాసన మండలి సభ్యులు మొండితోక యం. అరుణ్‌కుమార్, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ తమతమ నియోజకవర్గాల పరిధిలో పంట కాలు వలు, మిని సాగునీటి ప్రాజెక్టులలో జరుగుతున్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ తిరుమలరావు, పులిచింతల ఎస్ఇ శ్రీరామకృష్ణ, ఏఇలు, డిఇలు, తదితరలు పాల్గొన్నారు.

# ఆదిపురుష్ ప్రీ-రిలీజ్ ఈవెంట్

### భారీగా తరలివచ్చిన అభిమానలు
### ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసేందుకు స్వల్ప లాఠీఛార్జ్

**తిరుపతి,జూన్6(ప్రజామంటలు):** తిరుపతి తారకరామ స్టేడియంలో 'ఆదిపురుష్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తోపులాట చోటు చేసుకుంది. అక్కడి పరిస్థితి గందరగోళంగా మారింది. కిక్కిరిసిపోయిన అభిమానులతో ప్రాంగణం చాలా రద్దీగా ఉంది. ఫ్యాన్స్ ను కంట్రోల్ చేయడం చాలా కష్టంగా మారింది. తారకరామ స్టేడియం గేట్ 1 దగ్గర తోపులాట జరడంతో పోలీసులు స్వల్ప లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో అభిమానులు పరుగులు తీశారు. ఆదిపురుష్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జూన్ 6న ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఈవెంట్ కోసం భారీగా ఎలాన్ చేశారు మేకర్స్. ఈ కార్యక్రమంలో ప్రభాస్ కటౌట్ కూడా ట్రెండ్ అవుతోంది. ఈవెంట్ జరగనున్న గ్రౌండ్లో 100 అడుగుల ప్రభాస్ కటౌట్ ను ఏర్పాటు చేశారు అభిమానులు. ప్రభాస్ కు పాలాభిషేకం చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ వీడియో చూసిన ఫ్యాన్స్ జై శ్రీరామ్, జై శ్రీరామ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి రిలీజ్ కు ముందే ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న ఈ మూవీ రిలీజ్ తరువాత ఇంకెన్ని రికార్డ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# శంషాబాద్‌లో కోటి విలువైన బంగారం పట్టివేత

**హైదరాబాద్,జూన్6(ప్రజామంటలు):** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ దుబాయ్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి రూ.కోటి విలువైన 1705.3 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. వారు తెలిపిన వివరాల ప్రకారం.. దుబాయ్ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు అడ్డుకున్నారు. తనిఖీ చేయగా వారి పురుషనాళంలో బ్లాక్ టేప్‌తో చుట్టి బంగారు పేస్ట్‌తో కూడిన ఆరు క్యాప్సూల్స్‌ను దాచిపెట్టినట్లు గుర్తించారు. బంగారాన్ని స్వాధీనం చేసుకుని వారిరువురిని అరెస్ట్? చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రద్దు చేసిన బ్రాహ్మణ పథకాలు పునరుద్ధరిస్తాం: లోకేశ్

**కడప,జూన్6(ప్రజామంటలు):** సీఎం జగన్ వచ్చాక బ్రాహ్మణ సంక్షేమ పథకాలను రద్దు చేశారని టీడీపీ నేత నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ వచ్చాక ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పేద బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయి స్తామన్నారు. విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరించి ఉన్నత విద్య కల్పిస్తామన్నారు. కులానికో కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి జగన్ అన్ని వర్గాలను దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి
# ముందస్తు బెయిల్

### సుప్రీంలో సవాల్ చేసిన వివేకా తనయ సునీత

**న్యూఢిల్లీ,జూన్6(ప్రజామంటలు):** ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్‌ను వైఎస్ వివేకానంద కూతురు సునీత సుప్రీంకోర్టులో సవాలు చేశారు. వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడైన అవినాశ్ ముందస్తు బెయిల్‌ను రద్దుచేయాలని సునీత కోరారు. అవినాశ్‌కు గత నెల 31న



తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తెలంగాణ హైకోర్టుతీర్పును సునీత సవాలు చేసింది. అవినాశ్‌పై మోపిన అభియోగాలన్నీ తీవ్రమైనవేనని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. సీబీఐ మోపిన అభియోగాలను హైకోర్టు సరిగ్గా పరిగణలోకి తీసుకోలేదని సునీత పేర్కొన్నారు. హైకోర్టు తీర్పులో కొన్ని లోపాలున్నాయని కూడా పిటిషన్‌లో సునీత పేర్కొన్నారు. అవినాశ్ ముందస్తు బెయిల్‌ను సీబీఐ వ్యతిరేకిస్తుంది. సునీత పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంలో సీబీఐ వాదనలు వినిపించనుంది. రేపు సుప్రీం వెకేషన్ బెంచ్ ముందు ప్రస్తావించే అవకాశం ఉంది.

# భారత కమ్యూనిస్టు పార్టీ కరపత్రం ఆవిష్కరించిన సిపిఐ నాయకులు

ఎల్కతుర్తి జూన్ 06 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ కుడలి వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ కరపత్రం విడుదల చేసిన అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ప్రజాగర్జన పేరుతో భద్రాద్రి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈనెల 11న బహిరంగ సభ నిర్వహిస్తున్నందున ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రైవేటీకరణ కాంట్రాక్ట్ ఈకరణకు వ్యతిరేకంగా కొత్త మైన్స్ కొరకు పోరాటం చేయాలని రాష్ట్రంలో సింగరేణి కార్మికులందరికీ సొంత ఇంటి సౌకర్యం కల్పించాలని రిటైర్డ్ కార్మికుల నివసిస్తున్న క్వార్టర్స్ ను వారికే కేటాయించాలని సింగరేణి కార్మిక ప్రాంతాల్లో 76 జీవో ద్వారా అందరికీ పట్టాలు ఇవ్వాలని రిటైర్డ్ సింగరేణి కార్మికులకు పెన్షన్ పెంచాలని కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలన్నారు బయ్యారం ఒక్క కర్మాగారం కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం ఐఐఎం ఐఐటి ఉన్నత విద్య సంస్థలను ఏర్పాటు చేయాలని ఖమ్మంలో ఎయిమ్స్ హాస్పిటల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులో ఎల్ఐసి రైల్వే టెలి.కాం విమాన సంస్థలు నౌకాశ్రయాలు ఆయిల్ కంపెనీలు రక్షణ పరిశోధన రంగాలను ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పది లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలన్నారు. బ్రిటిష్ వారి కాలంలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని నాలుగు కోడ్లను రద్దు చేయాలని పాత చట్టాలను యాదవ్ విధంగా కొనసాగించాలని 8 హక్కును కొనసాగించాలన్నారు. సీనియర్ సిటిజన్స్ కు రైల్వేచార్జీలలో పాత పద్ధతిలో రాయితీ ఇవ్వాలన్నారు. కృష్ణ గోదావరి నదుల నిర్మాణంపై కృష్ణ, గోదావరి నదుల మేనేజ్మెంట్ బోర్డును రద్దు చేసి సీతారామ ప్రాజెక్టు నెట్టెంపాడు కోయల్ సాగర్ జూరాల బీమా కల్వకుర్తి డిండి ఎస్ఎల్బీసీ నక్కలగండి శ్రీరాంసాగర్ వరద కాలువ ఉమ్మడి ఆదిలాబాద్ కు ఉపయోగపడే ప్రాణహిత ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి కేంద్రం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల సింగరేణి ఓపెన్ కాస్ట రోడ్లు రైల్వే మార్గాలలో విద్యుత్ కార్మాగారాలు పరిశ్రమలలో భూములు కోల్పోయిన వారికి మార్కెట్ విలువ ప్రకారం ఉపాధి పునరావాసం కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వంద రోజుల నుండి 50 రోజులకు కుదించకుండా 150 రోజులకు పెంచాలని పట్టణ పేదలకు కూడా వర్తింపజేయాలని దానికి అనుగుణంగా బడ్జెట్ పెంచాలని నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రణలో ఉండేటట్లు చూడాలన్నారు. పెట్రోల్ డీజిల్ లీటర్ 50 నుండి 40 రూపాయలుగా వంట గ్యాస్ ధరను సిలిండర్ పై 500 రూపాయల సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నారు. పైన పేర్కొన్న అన్ని రంగాలలో సబ్సిడీలను యధాతథంగా కొనసాగించి పేదలకు అందించాలన్నారు. కిరాణా, వస్త్ర రిటైల్ రంగాలను నాయి బ్రాహ్మణ డోలి చేనేత వృత్తులను కార్పోరేట్ దోపిడీ నుంచి కాపాడాలన్నారు. రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించి కౌలు రైతులను గుర్తించి వారికి భద్రత భరోసా కల్పించాలన్నారు. అనుభవదారు కాలంలో భూమిని కొనుగోలు చేసుకున్న వారి పేర్లు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు రైతు రుణమాఫీ పథకం ప్రయోజనకరమైందే అదే సమయంలో లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేయాలన్నారు. రైతులకు వడ్డీ లేని రుణాలు



అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోడి భూములు గుర్తించిన 11.5 లక్షల ఎకరాలకు 75 సంవత్సరాలుగా ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు పోడుపట్టాలి ఇవ్వాలని గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలో మార్చాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన దళితులందరికీ దళిత బంధు పథకాన్ని పాదదర్శంగా కలెక్టర్ల ద్వారా అమలు చేయాలని మైనార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలని పై వర్గాల విద్యార్థుల స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్లతో కూత విధించకుండా కొనసాగించాలని కేంద్రం మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్పులు పునరుద్ధరించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి 3000 చెల్లించాలని అన్నారు. డీఎస్సీలో క్వాలిఫై అయిన విద్యార్థులకు ఉద్యోగాలు ఔట్సోర్సింగ్ పార్ట్ టైమ్స్ మినిమం టైం స్కేల్ గెస్ట్ లెక్చరర్స్ పర్మనెంట్ గా మిగిలిన కాంట్రాక్టు లెక్చరర్ లను క్రమబద్ధీకరించాలని సింగరేణి ఆర్టీసీ జెన్కో ఆర్డినెన్స్ గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ పాఠశాల కళాశాల ప్రభుత్వ పరిశ్రమలు కార్యాలయాల్లోని అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ పర్మినెంట్ ప్రక్రియలు అమలు చేయాలన్నారు. స్కీం వర్కర్స్, అంగన్వాడీ, ఆశ హెల్త్ ఆరోగ్య రంగంలోని ఏఎన్ఎం, జిఎన్ఎమ్, వివోఏలను క్రమ పద్ధతిలో పర్మినెంట్ చేస్తూ సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మిడ్ డే మీల్స్ కార్మికులను ప్రకటించిన విధంగా 3000 చెల్లించాలన్నారు. హమాలీ భవన నిర్మాణ కార్మికులు ఆటో టాక్స్ డ్రైవర్లు ఇతర మోటార్ కార్మికులు పనులు కూరగాయల షాపులో గుమాస్తాలు, చిన్న వర్తకులు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కట్టి 58 సంవత్సరాలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మికులకు 20 లక్షల గాయ పడిన వారికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. వృద్ధాప్య వికలాంగుల వితంతు ఒంటరి మహిళలకు పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని అసంఘటితరంగా కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతరాలు పిఎఫ్ పెన్షన్ బీమా లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని రేషన్ షాపులో కేంద్ర ప్రభుత్వం విధానం వలన వివిధ ఆహార పదార్థాలను పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్రంపై పోరాటం చేస్తూనే రాష్ట్ర ప్రభుత్వం బియ్యంతో పాటు గతంలో లాగా తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలన్నారు. డ్వాక్రా గ్రూపులకు 10 లక్షల వడ్డీ లేని రుణాన్ని మంజూరు చేసి రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం కింద కేంద్ర నిధులను జోడించి ఒక్కో ఇంటికి 10 లక్షలు కేటాయించాలని జీవో 58 ప్రకారం 20, 20 గడువుతో సంబంధం లేకుండా పేదలకు పట్టాలు జీవో 59 ప్రకారం 500 గజాల లోపు వారికి నామమాత్రపు ధరలతో పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ సింగరేణి ఉద్యోగుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని అలాగే ఆర్టీసీ సింగరేణిలో కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికలు తక్షణం జరపాలి జెపిఎస్ వివోఏల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# పారిశ్రామిక ప్రగతిలో జనగామ జిల్లా బ్రాండ్ నిలపాలి

### పరిశ్రమల స్థాపనకు జనగామ జిల్లా అనుకూలమైన ప్రదేశం

### కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

జనగామ జూన్ 06 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అధ్యక్షతన భ్రమరాంబ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ.... తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు పారిశ్రామిక ప్రగతి ఉత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత దేశ విదేశాల నుండి పరిశ్రమల స్థాపనకు రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. అటు ఐటి పరిశ్రమకు కేంద్రంగా హైదరాబాద్ ఉందని అన్నారు. ఎక్కడైనా కనీస మౌలిక వసతుల కల్పన అనుమతులు లభిస్తే అక్కడ వ్యాపారం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జనగామ జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన ప్రదేశం అన్నారు. ఇక్కడ నుండి అటు హైదరాబాద్ ఇటు వరంగల్ అతిపెద్ద నగరాలు ఉండడం వలన జనగామకు అనుకూలమైన వసతులు ఉన్నాయని తెలిపారు జిల్లాలో ఏ పరిశ్రమ అయినా అటు చేనేత రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వారు



ఉత్పత్తి చేస్తున్న రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఒక బ్రాండ్ ను క్రియేట్ చేయాలని పరిశ్రమ యజమానులకు చేతివృత్తిదారులకు కలెక్టర్ సూచించారు. తద్వారా జిల్లా పేరు దేశవ్యాప్తంగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలో అన్ని పరిశ్రమలను ప్రోత్సహించడం తోపాటు నూతన పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడం సిద్ధంగా ఉన్నామని అన్నారు.

అలాగే జిల్లాలో మల్బరీ ఉత్పత్తికి రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. కొడకండ్లలో మినీ టెక్స్టైల్ పార్కు ప్రారంభ దిశగా అడుగులు వేస్తుందని అప్పుడు జనగామ జిల్లా మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. అంతకుముందు పరిశ్రమల, చేనేత శాఖ పవర్ పాయింట్ ను తిలకించారు. ఆ శాఖపై అభివృద్ధి చెందిన అంశాలను సంబంధిత అధికారులు నివేదిక సమర్పించారు. అనంతరం సభా ప్రాంగణంలో చేనేత జౌళి శాఖ, విజయ డైరీ, గ్రైనేట్, పరిశ్రమ ప్రదర్శనలను తిలకించారు. మగ్గంపై నూలు పోశారు. నేతన్న కు చేయూత పథకం, చెక్ ల పంపిణి చేసి, నేతలకు బీమా పాలసీ బాండ్ల ను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రమేష్, చేనేత శాఖ ఏడి చౌడేశ్వరి, ఎంపీపీ కళింగరాజు స్థానిక కార్పొరేటర్స్ డిఏఓ వినోద్ కుమార్ సంబంధిత విభాగాల అధికారులు వివిధ పారిశ్రామిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు విధుల్లోకి కోవిడ్ –19 పేషంట్ కేర్ సిబ్బంది

### ఫలించిన సిబ్బంది ఆందోళనలు

### మొదటి దశలో 28 మందికి డ్యూటీలు

### దశల వారీగా మిగితా వారికి అవకాశం

సికింద్రాబాద్ జూన్ 06 (ప్రజామంటలు): విధుల్లోనుంచి తొలగించ బడిన కోవిడ్–19 పేషంట్ కేర్ సిబ్బంది రెండు నెలల సుదీర్ఘ వరస ఆందోళనల తర్వాత ఎట్టకేలకు ప్రభుత్వం వారి పట్ల కరుణించింది. వివరాలు ఇవి..

2020 సంవత్సరంలో కోవిడ్ మహామ్మారి విజృంభించిన సమయంలో గాంధీ ఆసుపత్రిని కోవిడ్ నోడల్ కేంద్రంగా ప్రభుత్వం మార్చుతూ కరోనా పేషంట్ల ఆలన పాలన చూసుకునేందుకు గాను 244 మంది కోవిడ్–19 పేషంట్ కేర్ సిబ్బందిని ఔట్సోర్సింగ్ పద్ధతిన నియమించింది. ఆ తర్వాత ప్రతి ఏటా వీరి ఉద్యోగ కాలాన్ని పొడగిస్తూ వచ్చి, చివరికి గత రెండు నెలల క్రితం ఏప్రిల్ 1 న వీరిని విధుల్లో నుంచి టెర్మినెట్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. దాంతో పేషంట్ కేర్ సిబ్బంది రోడ్డున పడ్డారు. ఆనాటి నుంచి వీరు హెల్త్ మినిస్టర్ హరీష్ రావు, డీఎమ్ఈ, గాంధీ సూపరింటెండెంట్ లను పలుమార్లు కలసి, తమను తిరిగి విధుల్లోకి



మండుటెండలో గాంధీ ఎదురుగా నిరాహారదీక్ష చేస్తున్న సిబ్బంది (ఫైల్ ఫొటో)




తీసుకోవాలని అభ్యర్తించారు. వీరి నుంచి సానుకూల స్పందన లేకపోవడంతో సిబ్బంది ప్రతి రోజు ఏదో ఒక ఆందోళన చేస్తూ వచ్చారు. గాంధీ ఎదుట గాంధీ విగ్రహం వద్ద మండుటెండలో చాలా రోజులు నిరాహార దీక్షలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఈ నేపద్యంలో సిబ్బంది ఆందోళన, వారి ఆవేదనను ఫోకస్ చేస్తూ ప్రజామంటలు దినపత్రికలో వరసగా వార్తా కథనాలు కూడ పబ్లిష్ అయ్యాయి. చివరికి స్పందించిన అధికారులు వీరిలోనుంచి మొదటి ధపాగా 28 మందిని జీడీఎక్స్ కంపెనీ ద్వారా పేషంట్ కేర్ సిబ్బందిగా విధుల్లోకి తీసుకున్నారు. మిగిలిన వారిని కూడ ఆసుపత్రిలో అవసరాన్ని బట్టి దశల వారీగా డ్యూటీల్లోకి తీసుకుంటామని గాంధీ ఆసుపత్రి ఆర్ఎంవో–1 డా. జయకృష్ణ వెలుగు కు తెలిపారు.

త్వరలో మదర్ అండ్ ఛైల్డ్ ( ఎంసీహెచ్) ఆసుపత్రి భవనం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో పేషంట్ కేర్ సిబ్బంది అవసరం పడే అవకాశం ఉంది. ఈసందర్భంగా తిరిగి డ్యూటీల్లో చేరిన సిబ్బంది హెల్త్ మినిస్టర్ హరీష్ రావు, డీఎంఈ రమేశ్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన సిబ్బందిని కూడ విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

## ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ సమావేశం

ధర్మపురి జూన్ 06 (ప్రజామంటలు): మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి ఆధ్వర్యంలో ధర్మపురి మండల గ్రామ యూత్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఈ నెల 18 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ గురించి మరియు గ్రామ యూత్ కమిటీల గురించి అదే విధంగా యూత్ చేరికలపై గ్రామ యూత్ అధ్యక్షులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘన బట్ల దినేష్, లీడర్ షిప్ డెవలప్మెంట్ నియోజకవర్గ ఇంఛార్జి శ్రీకాంత్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోచయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కౌన్సిలర్ల వినతి

ధర్మపురి జూన్ 06 (ప్రజామంటలు): ఎన్నికలు ఉన్నాయని చెప్పి 9 సంవత్సరాలకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవం అని ఉత్సవాలు నిరహిస్తున్న సందర్భంలో ధర్మపురి మున్సిపల్ పరిధిలో ఉన్న పలు సమస్యలపై చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ కు, మున్సిపల్ కమిషనర్ రమేష్ కు వినతి పత్రం



ఇవ్వటంతో పాటు ఉత్సవాలు ముగిసే లోపు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ, జరిగె అరుణ కోరారు.

## కోడిగుడ్డు బరువును తూకం వేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్

రాయికల్ జూన్ 06 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్లకు సరఫరా ఆయన కోడిగుడ్ల బరువును మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ జి పద్మావతి పట్టణంలోని అంగనవాడి కేంద్రం–4 ను సందర్శించి కోడిగుడ్ల బరువును తూకం వేసి తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా అయిన కోడిగుడ్లపై తెలంగాణ ప్రభుత్వము జోన్ –శ్రీశ్రీ ముద్రను బాలింతలు, గర్భిణీలు, అంగన్వాడి పాఠశాల తల్లిదండ్రులు గమనించాలని ఒక ట్రే లో 30 కోడిగుడ్ల బరువు తీయగా 1560 గ్రాములు ఉంటుందని తెలిపారు.

## ఎయిర్ టెల్ టవర్ నిర్మాణ పనుల నిలుపుదలకు నోటీస్ జారి

రాయికల్ జూన్ 06 (ప్రజామంటలు): రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఎయిర్ టెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే ఆపివేయాలని, లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అనుమతులు లేకుండా టవర్ నిర్మాణం చేయుటపై రెండు రోజుల్లో గ్రామ పంచాయతీకి పూర్తి వివరణ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి వేణు నోటీసు జారీ చేశారు.

## ఎంపిహెచ్డబల్యూ, సిఈసి గ్రూపులకు దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్ జూన్ 06 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లాలోని కేజీబీవీ రాయికల్ జూనియర్ కళాశాలలో 2023–24 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రత్యేక అధికారి ఎన్ శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ మీడియం ఇంటర్మీడియట్ ఎంపిహెచ్డబల్యూ, సిఈసి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సమాచారం కోసం 8008476752, 8374993157 చరవాణి నెంబర్లు యందు సంప్రదించవచ్చన్నారు.

## బీర్ల లోడ్తో వెళ్తున్న లారీ బోల్తా..

### ఎగబడిన జనాలు

అనకాపల్లి,జూన్ 06 (ప్రజామంటలు): అసలే ఎండలు మండిపోతున్నాయి. బీర్లకు మస్త్ డిమాండ్ ఉంది. ఎన్నడూ లేనంతగా తాగేస్తున్నారు. రికార్డ్ స్థాయిలో అమ్మకాలు జరుగుతున్నాయి. అలాంటిది.. కళ్ల ముందు పెద్దసంఖ్యలో బీరు బాటిళ్లు కనిపిస్తే జనాలు ఆగుతారా! ఆంధ్రప్రదేశ్లోని అనకాపల్లి జిల్లాలో అదే జరిగింది. అనకాపల్లి (జిల్లా కాశింకోట మండలం బయ్యవరం వద్ద జాతీయ రహదారిపై బీర్ల లోడుతో వెళ్తున్న వ్యాన్ అతుపుతప్పి బోల్తా పడింది దీంతో వ్యాన్లో ఉన్న బీరు బాటిళ్లు చెల్లాచదురుగా



కిందపడిపోయాయి.

ఈ వార్త చుట్టుపక్కల ఊర్లకు నిమిషాల్లోని పాకింది. ఇంకేముంది జనాలు ఎగబడ్డారు. రోడ్డుపై పడి పగిలిపోయిన సీసాలను వదిలేసిన స్థానికులు.. మిగిలిన వాటిని ఎవరి చేతుల్లో ఎన్ని పడితే అన్ని ఎత్తుకెళ్లారు. వ్యాన్ బోల్తా పడటంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు కూడా చేతికందినన్ని బీరు సీసాలు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. వ్యాన్లో 200 పైగా బీరు కాటన్లు ఉన్నాయని అధికారులు చెప్పారు.

## కిడ్నీ బాధితులకు కేంద్రమంత్రి పరామర్శ

**విజయవాడ,జూన్6 (ప్రజామంటలు):** ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలో కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవర్ పర్యటించారు. ఏ.కొండూరు డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి కిడ్నీ బాధితుల సమస్యలు, అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం పీఎం కిసాన్ పథకంపై అక్కడే ఏర్పాటు చేసిన రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై కేంద్రమంత్రి సీరియస్ అయ్యారు. అలాగే ఎ.కొండూరులో తాగునీటి సరఫరాపై లంబాడి తండా వాసులతో నేరుగా మాట్లాడి ఆరా తీసారు. రెండు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. దీంతో అక్కడే ఉన్న అధికారిని వివరణ కోరగా తాగునీటి ఇబ్బంది లేదు అనడంతో కేంద్ర మంత్రి ఒక్కసారిగా సీరియస్ అయ్యారు. 'మీరు జూట్ బోల్తా'... అంటూ అధికారి అంటూ తీవ్ర స్వరంతో కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను మందలించారు. ఎ.కొండూరులో డయాలసిస్ వ్యాధి గ్రస్తులు పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని కేంద్ర మంత్రి ప్రశ్నించారు.

## సవలం హనుమాయమ్మ హత్యపై చర్య

### డిజిపి సహా పలువురికి చంద్రాబు లేఖ

**అమరావతి,జూన్6(ప్రజామంటలు):** ప్రకాశం జిల్లా రావివారిపాలెంలో సవలం హనుమాయమ్మ హత్యపై ఏపీ డీజీపీ సహా పలువురికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖలు రాశారు. దళిత మహిళ హత్యపై జోక్యం చేసుకోవాలని నేషనల్ ఎస్సీ కమిషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, నేషనల్ మహిళా కమిషన్‌కు లేఖలు రాశారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ దుర్వినియోగం, బడుగువర్గాల హక్కులు హరించబడుతున్న విధానంపై లేఖల్లో వివరించారు. హనుమాయమ్మ హత్యపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు. హత్య ఘటనలో వైసీపీ నేతలకు పోలీసుల సహకారంపైనా విచారణ జరగాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న హనుమాయమ్మ కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వడంతో పాటు ఆమె కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### గ్రామవార్డు సచివాలయ

## వ్యవస్థ సేవలు భేష్...

### కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహాజన్

**విజయవాడ,జూన్6(ప్రజామంటలు):** గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచటం అభినందనీయమని కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహాజన్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం జూపూడి, మైలవరం మండలం పొందుగుల గ్రామాలలో ఆమె మంగళవారం పర్యటించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, సురక్షిత మంచినీటి లభ్యత అంశాలలో కేంద్రం అందిస్తున్న నిధులతో చేపట్టిన కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. జూపూడి గ్రామం ఇప్పటికే బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా కేంద్రం గుర్తించిందన్నారు. అలాగే సురక్షిత మంచినీరు కూడా గ్రామ ప్రజలకు అందిస్తున్న తీరును ఆమె అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ పనితీరును, సచివాలయాలు అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఇటువంటి వ్యవస్థ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన అభినందనీయమన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద తయారు చేసే వ్యవస్థ కూడా గ్రామీణ ప్రజల అవసరాలు తీర్చేందుకు బాగా ఉపయోగపడతాయన్నారు. ఆయా వ్యవస్థల అధికారులతో ఆమె ముఖాముఖిగా మాట్లాడి పలు వివరాలను తెలుసుకున్నారు. చెత్త నుండి సంపద తయారుచేసే కేంద్రాల పనితీరును ఆమె ప్రశంసించారు. గ్రామంలోని విద్యా వ్యవస్థ గురించి అధికారుల నుంచి సమాచారం సేకరించారు.గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే కేంద్రం వివిధ పథకాలకు నిధులు అందిస్తోందని కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి వినీ మహాజన్ అన్నారు. గ్రామీణ మహిళల రక్షణ కోసం నియమించిన మహిళా సంక్షేమ కార్యదర్శితో మాట్లాడుతూ గ్రామాల్లో మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యల వివరాలు సైతం ఆమె పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను కేంద్రంలోని వైద్యుల ద్వారా తెలుసుకొని వారిని అభినందించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పోషకాహారం వంటి అంశాలను తెలుసుకునేందుకు గ్రామంలోని, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. డ్వాక్రా మహిళలతో కూడా ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల పనితీరు బాగుంటేనే గ్రామీణ మహిళల జీవితాలు సంతోషంగా ఉంటాయని అన్నారు . గ్రామాల అభివృద్ధికి వివిధ పథకాలకు వస్తున్న నిధుల వివరాలను రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రదానకార్యదర్శి బుడితి రాజశేఖర్, కేంద్రం ప్రభుత్వ నిధులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డిల్లీరావు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా పి. సంపత్ కుమార్ సబ్ కలెక్టర్ అజిత్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి జే . సునీత, డిఆర్ డి ఎ పిడి కె. శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహశీల్దార్ సూర్యారావు, జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవమాత, జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, స్థానిక నాయకులు ఉన్నారు.

## ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం చేసిన వ్యవసాయశాఖ

### సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు

### విత్తనాల పంపిణీకి అధికారుల యత్నాలు

**నరసరావుపేట,జూన్6(ప్రజామంటలు):** ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో ఈనెల రెండో వారంలో వర్షాలు కురవచ్చని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. సాధారణ వర్షపాతం నమోదు అవుతుందని వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. నేటికి విత్తన కంపెనీలతో ఆర్‌బీకేలకు విత్తనాలు సరఫరా చేసే విధంగా వ్యవసాయ శాఖ ఒప్పందం చేసుకోలేదు. పత్తి, మిరప విత్తనాలు ఆర్‌బీకేల ద్వారా పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ ప్రక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో ఆర్‌బీకెల ద్వారా విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా ఆర్‌బీకేల ద్వారా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. ఆర్‌బీకేల వారీగా విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు. దీంతో గురజాల కేంద్రంగా వ్యాపారులు దళారుల అవతారమెత్తారు.

# లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం

### రైతులకు మరింత వెసులుబాటు కలిగించేలా కార్యక్రమాలు

### తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం తీసుకురావడమే లక్ష్యం

### వంద దేశాలకుపైగా మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి

### ప్రభుత్వ అధ్వర్యంలో మేదోమధన సదస్సులో మంత్రి కాకాణి



**విజయవాడ,జూన్6 (ప్రజామంటలు):** వ్యవసాయం రైతుకు లాభసాటిగా మార్చాలని సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. భగవంతుడికి ప్రసాదం పెట్టాలన్నా రైతు పండించినదే పెట్టాలన్నారు. రైతులకు మరింత వెసులుబాటు కలిగించేలా కార్యక్రమాలు చేయాలని సీఎం ఆదేశించారన్నారు. ఏపీ వ్యవసాయ, వాణిజ్య పంటల ఎగుమతులపై మంగళవారం విజయవాడలో ఏపీ ప్రభుత్వ అధ్వర్యంలో మేదోమధన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రైతుకు ఎలా తీసుకురావాలనే లక్ష్యంతో ఈ వర్క్ షాపు నిర్వహించామన్నారు. మల్టీ పర్పస్ గోడౌన్‌లు వస్తున్నాయని, సొసైటీలు, మార్కెట్ యార్డులు రాజకీయ పునరావాసాలుగా మారిపోకుండా డిజిటల్ విధానం తెచ్చామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. వంద దేశాలకుపైగా మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసే అవకాశం ఉందని, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన యూనివర్సల్‌గా మారడానికి కారణం ఆంధ్రప్రదేశ్ అని, రైతు అసలైన శాస్త్రవేత్త అని.. రైతు మాత్రమే ప్రయోగాలు చేయడానికి అర్హుడని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం చేకూర్చటమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని, గిట్టుబాటు ధర కంటే అధిక ఆదాయం పొందాలంటే సేంద్రియ వ్యవసాయ పంటల సాగు చేపట్టాలని, పురుగుమందుల అవశేషాలు లేని వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్ లో మంచి గిరాకీ ఉందని కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ, ఉధ్యానవన, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల అవకాశాలను పెంపొందించేందుకు రైతులు, ఎగుమతిదారులతో వర్క్ షాపు విజయవాడలోని హైయత్ ప్యాలస్ హోటల్ లో మంగళవారం నిర్వహించారు. మన రాష్ట్రం వ్యవసాయ ఆధార రాష్ట్రమని, మన రాష్ట్రం నుంచి దేశంలోనే అధిక స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులు జరుగుతున్నాయని, ఇవి మరింత ఎక్కువగా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కంటే ఎక్కువ ధర వ్యవసాయ ఉత్పత్తులకు ఇచ్చేందుకు ఎగుమతిదారులు ముందుకు రావాలన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, యంత్రసేవా పథకం, ఆర్ బీ కేల ఏర్పాటు ఇలా విత్తనం నుండి విక్రయం వరకు రైతన్నలకు అండగా ప్రభుత్వం ప్రతి దశలోనూ నిలుస్తుందన్నారు. ఇందులో భాగంగానే మార్కెట్ యార్డ్ లను బలోపేతం చేయటానికి ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎగుమతుల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి వారికి అండగా నిలవటానికి రైతులు, ఎఫ్ పీ వో, అధికారులు, ఎక్సపోర్టర్స్ లతో వర్క్ షాపులు నిర్వహించి నిర్వహణ ఇబ్బందులకు చెక్ పెట్టి రైతులకు మేలు చేకూర్చాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. లబ్దిదారులకు, ప్రభుత్వానికి మద్య దళారులు లేకుండా నేరుగా డిబీటీ పద్దతిలో లబ్దిదారులు, రైతుల ఖాతాల్లోనే జమ చేస్తున్న ఎకైక రాష్ట్రం మన రాష్ట్రమేనన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర రాష్ట్రాలు సైతం మన రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరుతెన్నులను గమనించి వారి రాష్టాల్లో అమలు చేయటానికి సుముఖత వ్యక్తం చేయటం హర్షనీయమన్నారు. ఇందుకు ఉదాహరణెళి ఫసల్ భీమా యోజన పథకమని చెప్పారు. మన రాష్ట్రం నుంచి వ్యవసాయ, అనుబంధ, ఉధ్యానవన ఉత్పత్తులను 100 దేశాలకు ఎగుమతులు చేస్తున్నామని, వచ్చే ఏడాదికి ఎగుమతులు రెండింతలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇందుకు రైతులకు అందుబాటులో నిత్యం ఉండి వారిని ప్రోత్సహించేందుకు ఎఫ్ పీ వో లు పనిచేస్తాయని చెప్పారు.
వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సెక్రటరీ గోపాల కృష్ణ ద్వివేది మాట్లాడుతూ రైతులకు ఎగుమతిదారులకు మద్య ప్రభుత్వం సమన్వయకర్తగా పనిచేసి రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తూ వారికి అధిక ధర లభించేలా కృషి చేస్తుందన్నారు. రైతుల్లో భరోసా కల్పించి, రైతులు అధిక లాభాలు సాధించటానికి అధికార బృంధం యాక్షన్ ఎ÷--లాన్ రూపొందించి పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ఎక్స్ పోర్ట్స్ లో రైతుల సమస్యలకు చెక్ పెట్టడానికి 'ఇంటిగ్రేటెడ్ ఎక్స్ పోర్ట్ పార్క్' ను ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు మన రాష్ట్రంలో ఎక్కువగా ఏర్పాటు చేయటానికి వ్యాపారులను ప్రోత్సహించాలని, అలాగే ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు ప్రతి ప్రాంతంలోనూ అందుబాటులోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధర కంటే అధిక లాభాలు సాధిస్తారని తెలిపారు. వర్క్ షాపు ముగిసేలోపు రైతులు, ఎఫ్ పీ వోలు, అధికారుల తో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి వారితో నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులు తమ ఉత్పత్తులను ఇతర రాష్టాల్ర కంటే ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడే అధిక లాభాలు సాధించగలరన్నారు. నాణ్యమైన పంట ఉత్పత్తుల సాగుకు అవసరమైన సహకారం అధికారుల నుంచి అందుతుందని, రైతులు వారి సలహాలు, సూచనలతో అధిక దిగుబడులతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను సాధించగలరన్నారు. వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ హరికిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సేవలో 10778 రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని, విత్తు నుంచి వక్రయం వరకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన, అధిక దిగుబడుల కోసం రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. సేంద్రియ వ్యవసాయ సాగుకు రైతులు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఉధ్యానవన శాఖ కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో వ్యవసాయ, ఉధ్యానవన పంటలు 135 రకాలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. మామిడి, అరటి, బత్తాయి తదితర పంటల ఎగుమతుల్లో దేశంలోనే మన రాష్ట్రం మొదటి రెండు, మూడు స్థానాల్లో నిలవటం గర్వకారణమన్నారు. రైతులను మరింత ప్రోత్సహిస్తే ఎగుమతులు రెండింతలు కావటం ఖాయమన్నారు. రైతులకు సహాయ సహకారాలు అందించటానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 250 ఎఫ్ పీ వో లు ఏర్పాటు చేశామన్నర.ఏపీ సీడ్స్ ఎండీ శేఖర్ బాబు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 85 లక్షల మంది వ్యవసాయ ఆదారంగా జీవనం సాగిస్తున్నారన్నారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రైతులకు అండగా నిలవటానికి అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల కుపైగా ఎఫ్ పీ వోల ద్వారా ఇప్పటికే రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా రైతుల, ఎగుమతిదారులు, అధికారులతో ఐదు గ్రూపులను ఏర్పాటు చేసి రైతన్నల సమస్యలను పరిష్కరించే విధంగా గ్రూపు డిస్కషన్ నిర్వహించారు. వాటిలో ఆహార ధాన్యాలు-చిరుధాన్యాలు గ్రూపు, పప్పు దినుసులు- నూనె నింజల గ్రూపు, పుడ్స్-విజిటెబుల్స్ గ్రూపు, సుంగంధ ద్యవ్యాల గ్రూపు, ఆహార పదార్థాల ప్రాసెసింగ్ గ్రూపు ముఖ్యమైనవి. ఈ కార్యక్రమంలో పోలయ్య, త్రివక్రమ రెడ్డి, బాలూ నాయక్, సుభాష్ కిరణ్, కుమార్ వేల్, పెద్ద స్వామి, శ్రీనివాసరావు, విజయ్ కుమార్, ఎఫ్ పీ వో కో ఆర్డినేటర్లు, అధికారులు, రైతులు, ఎక్స్ పోర్టర్స్ తదితరులు పాల్గొన్నారు. కాగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పొలిటికల్ కామెంట్లు చేశారు. ఆనం వెంకటరమణారెడ్డి పై దాడి ఎవరు చేసారనేది పోలీసులు తేలుస్తారన్నారు. ఈలోపే సజ్జల పేరు, తన పేరు.. ఇలా ఎవరికి తోచిన పేరు వాళ్ళు చెపుతున్నారని, టీడీపీ కామెంట్లు అసలు పట్టించుకోవక్కర్లేదన్నారు. కోర్టులో చోరీ అంశంలో సీబీఐ విచారణను స్వాగతిస్తున్నానని, కోర్టులో చోరీ విషయంలో ఏం జరిగిందో త్వరలో తేలుతుందని.. అప్పుడు తాను కోర్టులో చోరీ అంశంపై కామెంట్ చేస్తానని కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పారు.

# పోలవరం పనులు పరిశీలించిన సిఎం జగన్

### కోతకు గురైన డయాఫ్రం వాల్‌ను పరిశీలన

### వరద నీటి ప్రవాహం వల్ల ప్రాజెక్టు నిర్మాణాలకు తీవ్ర నష్టం

### దీంతో రూ.2 వేల కోట్లు అదనంగా ఖర్చు

### నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం

### నిర్వాసితుల కాలనీలో వసతులు కల్పించాలి

### పోలవరం ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

### అధికారులను ఆదేశించిన సిఎం జగన్



**పోలవరం,జూన్6(ప్రజామంటలు):**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించి.. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను పరిశీలించారు. ఎగువ కాఫర్ డ్యాం ఎత్తు పెంపు, ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న దిగువ కాఫర్ డ్యాం పనులను కూడా సిఎం దగ్గరుండి పరిశీలించారు. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-2 వద్ద కోతకు గురైన డయాఫ్రమ్ వాల్‌ను పరిశీలించారు. ఈసీఆర్ఎఫ్ డ్యాం పనుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా సిఎం వైఎస్.జగన్ మాట్లాడుతూ ... పోలవరం ప్రాజెక్టులో చిన్న సమస్యలను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా మన రాష్ట్రంలో ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎగువ కాఫర్ డ్యాంలో ఖాళీలు వదిలేశారని.. వరద నీటి ప్రవాహం వల్ల ప్రాజెక్టు నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.
ఈఎస్ఆర్ఎఫ్ డ్యాం నిర్మాణానికి కీలకమైన డయా ఫ్రం వాల్ దెబ్బతినడంతో ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాకుండా రూ.2 వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. ఇది మాత్రం ఎల్లో మీడియాలో కనిపించలేదని ఎందుకంటే.. రామోజీ బంధువులకే నామినేషన్ పద్దతిలో పనులు అప్పగించారని సిఎం అన్నారు. ప్రాజెక్ట్ స్ట్రక్చర్‌లో ఏమాత్రం సంబంధం లేని గైడ్‌వాల్.. ఇంత చిన్న సమస్యను పెద్ద విపత్తులా చూపే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి వైయస్.జగన్ ప్రాజెక్టు నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించారు. ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యాం, దెబ్బతిన్న డయాఫ్రం వాల్ వద్ద జరుగుతున్న పనులు.. అన్నింటినీ సమగ్రంగా పరిశీలించారు. గత సీజన్లో అనూహ్యంగా వచ్చిన వరద విపత్తును తట్టుకునేందుకు ఎగువ కాఫర్ డ్యాం ఎత్తు పెంపును కూడా పరిశీలించిన ముఖ్యమంత్రి, ఆతర్వాత ఇటీవల నిర్మాణం పూర్తిచేసుకున్న దిగువ కాఫర్ డ్యాంను పరిశీలించారు. గత ప్రభుత్వంలో ప్రణాళిక లోపం వల్ల దెబ్బతిన్న డయాఫ్రంవాల్ ప్రాంతాన్ని పరిశీలించిన సీఎం. డయాఫ్రం వాల్ ప్రాంతంలో కొట్టుకుపోయిన ఇసుకను నింపే పనులను పరిశీలించారు. వైబ్రో



కాంపాక్షన్ పనులను పరిశీలించిన సీఎం డయాఫ్రం వాల్ ప్రాంతంలో పునర్ నిర్మాణాలు, ఆతర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణలపై అధికారులతో చర్చించారు. తర్వాత ప్రాజెక్టు వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సీఎంపోలవరం తొలిదశ పూర్తికి నిధుల విడుదలపై కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. పోలవరం ప్రాజెక్టులో తొలిదశను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని అధికారులు వెల్లడించారు. రూ. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ఆర్థికశాఖ మెమోరాండం జారీచేసిందని, దీన్ని కేంద్ర జలశాఖకు లేఖద్వారా తెలిపిందని వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రణాళిక లోపం వల్ల దెబ్బతిన్న డయాఫ్రం వాల్ ప్రాంతంలో నిర్మాణాలకోసం అదనంగా రూ.2వేల కోట్లు ఇందులో భాగమని వెల్లడించారు. కాంపొండ్‌వారీ బిల్లుల చెల్లింపు వల్ల ప్రాజెక్టు నిర్మాణాలు ఆలస్యం అవుతున్న విషయాన్నిపరిగణలోకి తీసుకుని దానికి కేంద్ర మినహాయింపులు కూడా ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా సంప్రదింపులు, చర్చలు జరిపి, ప్రత్యేక దృష్టిపెట్టడంతోనే ఇది సాధ్యమైందన్నారు. గైడ్‌వాల్‌లో చిన్న సమస్యను విపత్తు మాదిరిగా చూపిస్తున్నారని అన్నారు. గైడ్‌వాల్ డిజైన్లన్నీ కేంద్ర జలసంఘం ఖరారుచేసిందని, వారి ఆమోదంతోనే పనులు చేశామని వెల్లడించారు. ప్రస్తుతం వచ్చిన సమస్యను కూడా వారికి నివేదించామని అధికారులు వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో ఎగువ కాఫర్ డ్యాంలో ఖాళీలు వదిలేశారు. ఈ ఖాళీలగుండా వరదనీరు అతి వేగంతో ప్రవహించడం వల్ల ప్రాజెక్టు నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లింది- ఈఎస్ఆర్ఎఫ్ డ్యాం నిర్మాణానికి కీలకమైన డయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతిందని సిఎం అన్నారు. దీనివల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదు, రూ.2వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలక పనుల్లో ప్రగతిని సీఎంకు వివరించిన అధికారులు స్పిల్‌వే కాంక్రీట్ పూర్తయ్యిందన్నారు. 48 రేడియల్ గేట్లు పూర్తిస్థాయిలో పెట్టారు.- రివర్ స్లూయిస్ గేట్లు పూర్తయ్యాయి. ఎగువ కాఫర్ డ్యాంకూడా పూర్తయ్యింది.- దిగువ కాఫర్ డ్యాం పూర్తయ్యింది. గ్యాప్ -3 వద్ కాంక్రీట్ డ్యాం పూర్తయ్యింది.- పవర్‌హౌస్‌లో సొరంగాల తవ్వకం పూర్తయ్యింది.- అప్రోచ్ ఛానల్ పనులు దాదాపుగా పూర్తికావొచ్చాయి.- ఈసీఆర్ఎఫ్ డ్యాంలో దెబ్బతిన్న గ్యాప్-1 ప్రాంతంలో ఇసుక నింపే కార్యక్రమం పూర్తయ్యింది. ఆప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్‌కూడా పూర్తయ్యింది.ఈ క్రమంలో డయాఫ్రం వాల్‌ను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని జగన్ అన్నారు. అలాగే పునరావాసం కాలనీల్లో అన్ని సామాజిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలు ఓవైపు పూర్తవుతున్న కొద్దీ, సమాంతరంగా వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసిత కుటుంబాల్లో 12658 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని అద్భుతమైన టూరిస్టు ప్రాంతంగా తీర్చిదిద్దాలని సిఎం జగన్ అన్నారు. పోలవరం వద్ద మంచి బ్రిడ్జిని నిర్మించాలన్న సీఎం. - పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హోటల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు సిఎం వెంట ఉన్నారు.



# చైతూతో డేటింగ్ ర్యూమర్స్

**తప్పు చేయనప్పుడు వివరణ ఎందుకన్న శోభిత**



సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన జంట కలిసి కెమెరాకు చిక్కారంటే వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు పుట్టుకొచ్చేస్తాయి. లవ్‌బర్డ్స్, డేటింగ్ అంటూ ట్యాగులిస్తారు. ఆ ఇద్దరి నుంచి క్లారిటీ కోసం ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం నాగచైతన్య- శోభిత డేటింగ్ ఇలాంటి విషయంలో ట్రెండింగ్‌లో ఉన్నారు. ఓ సారి లండన్ వెకేషన్, మరోసారి రెస్టారెంట్‌లో జంటగా కనిపించడంతో ఈ డేటింగ్ రూమర్స్ మరింత బలపడ్డాయి. సమంతతో విడాకులు తర్వాత శోభితతో చైతు ప్రేమలో ఉన్నాడని వార్తలు హల్‌చల్ చేశాయి. ఇటీవల 'పొన్నియన్ సెల్వన్-2'తో అలరించిన శోభిత డేటింగ్ రూమర్స్‌పై స్పందించారు. వైజాగ్ నుంచి వచ్చిన సాధారణ అమ్మాయిని. సినిమాల్లో ఇలా నిలదొక్కుకుంటున్నానంటే నా కష్టం, ప్రతిభ కారణం అని నమ్ముతాను. అలాగే నాకు వస్తున్న అవకాశాలు కూడా. నటిగా మంచి సినిమాలు చేస్తున్నాను. మణిరత్నం డైరెక్షన్‌లో ఇటీవలే పొన్నియన్ సెల్వన్ సినిమా చేశాను. వృత్తిరీత్యా చాలా ఆనందంగా ఉన్నా. ఇంత మంచి మధుర జ్ఞాపకాలున్నా నన్ను ఎవరో ఏదో అంటున్నారని దాన్ని పట్టించుకుని ఫీలైపోవాల్సిన పని లేదు. ఆ రూమర్‌తో నాకు అసలు సంబంధం లేదు. నేను ఏ తప్పూ చేయలేదు. అలాంటప్పుడు ఎవరో ఏదో అన్నారని, రాశారని అర్జంటుగా వెళ్లి క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఏముందనిపించింది. నాపై ఏ తప్పూ లేనప్పుడు కంగారు పడాల్సిన పని లేదు. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను అని శోభిత ధూళిపాల చెప్పారు. ఆమె నటించిన 'పొన్నియన్ సెల్వన్-2' ఇటీవల విడుదలై విజయం సాధించింది. ప్రస్తుతం సితార, మంకీ మ్యాన్ చిత్రాలతో బిజీగా ఉంది.

# కొచ్చిలో ఖుషీ చేయనున్న విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ పుట్టినరోజు వేడుకలు 'ఖుషి' సినిమా షూటింగ్ లో యూనిట్ సభ్యుల మధ్య 9న జరుపుకుంటాడని తెలిసింది. దర్శకుడు శివనిర్వాణ, టీం సభ్యులు కొచ్చి చేరుకుంటారని, సమంత కూడా షూటిగ్ లో పాల్గొంటోంది అని తెలిసింది. విజయ్ పుట్టినరోజు సందర్భంగా 'ఖుషి' సినిమా నుండి పాటను విడుదల చేస్తున్నారు. అలాగే దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో సినిమా కొన్ని రోజుల క్రితమే లాంచ్ అయింది, ఆ సినిమా నుండి ఫస్ట్ లుక్ కూడా వస్తుంది అని అనుకుంటున్నారు. అలాగే దిల్ రాజు, పరశురామ్ , విజయ్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా నుండి కూడా లుక్ ఒకటి విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఇలా ఈ మూడు సినిమాల నుండి విజయ్ కి సంబంధించి వార్తలు వస్తాయని అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే, విజయ్ మీద పరిశ్రమలో మరికొంచెం గౌరవం పెరిగింది అని ఒక టాక్ నడుస్తోంది. ఎందుకంటే, ప్రముఖ యాంకర్, నటి అనసూయ కొన్ని రోజుల కిందట అనవసరంగా విజయ్ దేవరకొండ మీద ట్వీట్ చెయ్యడం, మళ్ళీ దాని మీద ఆమె ఇంకో ట్వీట్ వెయ్యటం, ఇలా ఆమె కావాలనే చేసినట్టుగా కనపడుతోంది అని టాక్ నడుస్తోంది. ఆమె ఇంత చేసినా, విజయ్ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం వలన అతని గౌరవం పెరిగింది అని పరిశ్రమలో టాక్ నడుస్తోంది.

# ఫాంటసీ చిత్రం 'ఊరు పేరు భైరవకోన'

సందీప్ కిషన్ హీరోగా విఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఫాంటసీ చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. వర్ష బొల్లమ్మ, కావ్య థాపర్ హీరోయిన్స్. అనిల్ సుంకర సమర్పణలో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సందీప్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ టీజర్‌ను రామానాయుడు స్టూడియోలో చండీయాగం చేసి రిలీజ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఉన్న గరుడ పురాణంలోని నాలుగు పేజీలు కనిపించకుండా పోయాయని వివరించే పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ స్టార్ట్ అవడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సందీప్ కిషన్ మాట్లాడుతూ 'తొలిసారి యాగం చేసి టీజర్ రిలీజ్ చేయడం పాజిటివ్‌గా ఉంది. మొదటి పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ కూడా అందరికీ నచ్చడం ఆనందంగా ఉంది. ఇలాంటి ఫాంటసీ అడ్వెంచర్ సినిమాలు నాకు పర్సనల్‌గా చాలా ఇష్టం' అన్నాడు. త్వరలోనే మరింత ఎక్సైటింగ్ కంటెంట్ మీ ముందుకు తీసుకొస్తాం అంది కావ్య థాపర్. 'టైగర్' తర్వాత సందీప్‌తో చేస్తోన్న రెండో సినిమా ఇది. ఇదొక యూనిక్ కాన్సెప్ట్. సూపర్ నేచురల్ ఫాంటసీ ఎలిమెంట్స్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉంటుంది' అని చెప్పాడు విఐ ఆనంద్. సందీప్‌కి ఇది మెమరబుల్ మూవీ అవుతుందన్నారు నిర్మాతలు అనిల్ సుంకర, రాజేష్ దండా.




# నీలకంఠ దర్శకత్వంలో సర్కిల్




మిస్సమ్మ, సదా మీ సేవలో, విరోధి సినిమాలతో డైరెక్టర్ నీలకంఠ సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు . శివాజీ, లయ, భూమిక కాంబోలో వచ్చిన మిస్సమ్మ , శ్రీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన విరోధి నంది అవార్డులు గెలుచుకున్నాయి. ప్రస్తుతం హిందీ చిత్రం క్వీన్ మలయాళ రీమేక్‌తో బిజీగా ఉన్న నీలకంఠ 8 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత తెలుగు సినిమాను ప్రకటించాడు. నీలకంఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సర్కిల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ ఆన్‌లైన్‌లో విడుదల చేశారు.

కెమెరా లెన్స్‌లో డార్క్ షేడ్‌లో పొట్టి స్కర్ట్‌లో అమ్మాయి కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో హీరో కనిపిస్తున్నాడు. ఎవరు.. ఎప్పుడు.. ఎందుకు శత్రువులవుతారో.. అంటూ విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది.

సాయి రోనక్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో బాబా బాస్కర్, అర్షిన్ మెహతా, రిచా పనయ్, నైనా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎన్ఎస్ ప్రసు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. త్వరలోనే షూటింగ్ షురూ కానుంది. లో ఎంవీ శరత్ చంద్ర, వేణు బాబు అడ్డగడ, టీ సుమలత అన్నిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది నీలకంఠ టీం.

# దసరా' దర్శకుడితో మెగాస్టార్!

మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేయడం కోసం సీనియర్ దర్శకుల నుంచి జూనియర్ దర్శకుల వరకూ పెద్ద జాబితానే క్యూలో ఉంది. వాళ్ల ఆశలకు తగ్గట్టే చిరు సైతం కొత్త వాళ్లతో పనిచేయడానికి నేను సైతం సిద్ధం అంటున్నారు. కొత్త కథలు రెడీగాఉంటే వినడానికి రెడీ..మెప్పించడానికి మీరు సిద్ధమా? అంటూ సవాల్ విసురుతున్నారు. నాకు ..మీకు నచ్చితే సెట్స్ కి వెళ్లిపోవడమే ఆలస్యం అన్న తీరున మాట్లాడుతున్నారు. ఇటీవలి కాలంలో కొత్త దర్శకుల సక్సెస్ రేట్ బాగుంది. సీనియర్ల కన్నా జూనియర్లే కంటెంట్ బేస్డ్ చిత్రాలు చేసి మోత మోగిస్తున్నారు. ఈనేపథ్యంలో ఇప్పటికే చిరంజీవిని కలిసి లైన్ వినిపించిన వారు కొందరున్నారు. వశిష్ట..కళ్యాణ్ కృష్ణ..బీవీఎస్ రవి..



ప్రసన్న కుమార్ బెజవాడ..మారుతి లాంటి వారున్నారు. వీరంతా ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేసే బిజీలో ఉన్నారు. తాజాగా ఈ వరుసలోకి 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా చేరాడు. ఇటీవలే శ్రీకాంత్ కూడా చిరుకి లైన్ వినిపించారుట. నచ్చడంతో డెవలెప్ చేయమని చెప్పారుట. దీంతో శ్రీకాంత్ ఆ పనుల్లో ఉన్నట్లు తెలిసింది. అయితే ఇక్కడో ఇంట్రెస్టింగ్ విషయం ఉంది. శ్రీకాంత్‌ని చిరు ఇంటికి పిలిపించిన సందర్భంలో ఇది జరిగిందని సమాచారం. 'దసరా' సక్సెస్ తర్వాత శ్రీకాంత్ ని చిరు ఇంటికి ఆహ్వానించి మాట మంతి చేసారుట. ఆసమయంలోనే మంచి స్టోరీ ఏదైనా ఉంటే చెప్పు అనగానే..అప్పటికే ఐడియా ఉన్న లైన్ వినిపంచాడుట శ్రీకాంత్. పాయింట్ బాగుంది డెవలెప్ చేయ్ అని అప్పుడే చెప్పారుట. దీంతో శ్రీకాంత్ అప్పటి నుంచి అదే పనిలో ఉన్నట్లు సన్నిహితుల నుంచి తెలిసింది. మిగతా వారికంటే శ్రీకాంత్ స్టోరీపైనే చిరు ఎక్కువగా ఆసక్తిగా ఉన్నారుట. స్టోరీ పక్కాగా ఉంటే చిరు-శ్రీకాంత్ తోనే ముందు సినిమా చేసే అవకాశం ఉంది.

తొలి సినిమా 'దసరా'తోనే 100 కోట్లు రాబట్టిన దర్శకుడీయన. తొలి సినిమా అయినా సీనియర్ మేకర్ పనితనం కనిపించింది. కొత్త దర్శకుడు అనే భావన ఎక్కడా కలగకుండా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయడంలో నూరుశాతం సక్సెస్ అయ్యాడు. కాబట్టి చిరు-శ్రీకాంత్ ప్రాజెక్ట్ ని ఉన్న పళంగా పట్టాలెక్కించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

PRINTED AND PUBLISHED BY VNARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE. PUBLISHED AT 6-6-206, PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com